Regd. No. H. NL 18

విడిప్రతి 50 పైసలు

శుక్రవారం 15-12-1978

గ్రామములలో నివారికి
అవకాశం
కమపూవులోనేపుంటూ దక్కటి సంపాదన సంపాదించుకొనుటకు తగిన శిక్షణ నేర్పాటుచేయగలము. గ్రామములలో నివసించువారికే యిది ఉపయోగకరము పూర్తివివరములతో సంప్రదించండి.
భవాని వక్కపొడి
వినాయకసినిమా వెనుక
ట్రంకురోడ్డు - నెల్లూరు.

జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 49 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 50

ORGANO
RUBBER ROLLS



ELEPHANT BRAND
వినుగుమార్కు రబ్బర్‌రోల్సునే వాడండి
ఆర్గానో రబ్బర్స్ ప్రై. లి. ఢిల్లి
బ్రాంచి: విజయవాడ-4

నాలుగు ఉపఎన్నికలలో గెలుపెవరిది?

(మా హైదరాబాదు విలేఖరి)

మరి ఐదారై రోజులలో రాష్ట్రంలో నాలుగు ఉపఎన్నికలు జరగనుండగా, ఎన్నికల ప్రచారానికి సంబంధించి, యింత వరకూ ఒక తెలుగా రెవరెవరని, ఒక సభ జరిగిన సవ్వడి కానీ వినిపించక పోవడం చాలా ఆశ్చర్యకరంగా వుంది. ప్రధాన రాజకీయ పక్షాలు కూడా "గెలుపు మనదే" అనుకొంటూవుండడంవల్ల పరిస్థితి యింత ప్రశాంతంగా వున్నదని ఒక రాజకీయ మిత్రుడు చమత్కరించినప్పటికీ, నామినేషన్ల దాఖలు గడువు ముగిసిన మరునాటినుండి, ఇందిరా కాంగ్రెసు, జనతా పార్టీ పర్యవేక్షకులు ... కొని ఉప ఎన్నికల కురుక్షేత్రంలోకి ఉరకడం అనివార్యం.

జరుగుతున్నది ఉపఎన్నికలే అయినా, వీటిఫలితాల ప్రభావం, రానున్న ఎన్నికలలో ఓటర్లమీద పడితీరుతుంది. ఇది కూడా తెలుసుకోలేనంతటి అపరిపక్వ రాజకీయవేత్తలు ఉభయపక్షాలలో లేరు. కనుక, నినాదాలు పేలడం, జెండాలు చెరలాడడం, ఉపఎన్నికలలో పెద్దయెత్తున సాగుతుంది.

ఇదిలావుండగా సమయానికి కాంగ్రెసు(ఐ) అభ్యర్థులను ఖరారు చేసుకురావడానికి ఢిల్లీ వెళ్ళిన ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి ఇంకా తిరిగిరాలేదు. 13 తేదీనాడు హైదరాబాదులో జరగనున్న రాష్ట్ర ఇందిరా కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో డా. చెన్నారెడ్డి తమ అభ్యర్థుల పేర్లను ప్రకటిస్తారు. మీరిది చదువుతున్న సమయానికి, ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థు లెవరెవరో ప్రకటించడంకూడా వుంటుంది.

సికింద్రాబాదు పార్లమెంటు స్థానాన్ని గెలుచుకోవడమనేది ప్రధానంగా, యిద్దరికి, జనతా ప్రతిష్ఠ ఆధారపడి వుంది. జనతాపార్టీ కేంద్రనాయకత్వం ఆలోచించడానికి ఎక్కువ సమయం తీసుకున్నా, అంతిమంగా తెలివైన నిర్ణయమే తీసుకుంది. శ్రీమతి టి. లక్ష్మీకాంతమ్మ అనుభవజ్ఞురాలైన రాజకీయవేత్త, అనుభవపాటవాన్ని పొంది పడతోసిన నాయకురాలు. జంటనగరాల పౌరుల దృష్టిలో మొత్తం మీద ఆమెకొక "రాజకీయహోదా" వుంది.

సికింద్రాబాదు నియోజకవర్గంలో సుమారు రెండువేలమంది ఓటర్లను ఆదేశించగల స్థితిలోవున్న "ఇత్తెహాదుల్ ముస్లిమీన్" శ్రీమతి లక్ష్మీకాంతమ్మ కొమ్ము కాయడానికి సంసిద్ధతను వెల్లడించినట్టు చూచాగా తెలుస్తూంది. ఈ పరిస్థితియందు ఇందిరాకాంగ్రెస్ అభ్యర్థి ఎటువంటివారై వుండాలి?

అభ్యర్థి ఎవరైనా ఫర్వాలేదు, ఇందిరా ప్రభంజనం, దక్షిణాదికి సంబంధించినంత వరకు, ఎటువంటి ఎన్నికలనైనా ఊడ్చుకు పోయిందనేది ఇందిరాకాంగ్రెసీయుల విశ్వాసం. దక్షిణభారతంలోనే ఇటీవల జరిగిన చిక్కమగళూరు ఉపయెన్నికలో శ్రీమతి గాంధీ విజయంసాధించిన తీరుచూసిన వారికి యిది నిజమేననిపిస్తుంది.

అయితే ఓటర్లలో ఒక బలమైనవర్గం మద్దతులోవున్న జనతా అభ్యర్థిని ఓడించడం అంత సులభంకాదని రాజకీయపండితుల అభిప్రాయం.

సిద్ధిపేటలో ముఖ్యమంత్రి నమ్మినబంటు శ్రీ ఎల్లయ్యకి ఇందిరాకాంగ్రెస్ టిక్కెట్టు దాదాపు ఖాయమయింది ఆయన అక్కడ గెలిచితీరుతాడని స్థానిక రాజకీయ పరిశీలకులు గట్టిగా చెబుతున్నారు.

సత్తుపల్లి శాసనసభ స్థానంలో గెలుపు ఎవరిదనే విషయం, అక్కడ మాజీ ముఖ్యమంత్రికి యీనాటికీవున్న బలమైన అనుచరవర్గం ఎవరిని సమర్థిస్తుందనే అంశంపై ఆధారపడి వుంటుంది.

నిడుమోలు శాసనసభాస్థానం, ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి ఎవరైనప్పటికీ జనతా పార్టీ ఒకవేళ మనసు మార్చుకొని తన మద్దతును ఉపసంహరించుకున్నప్పటికీ, అది మార్క్సిస్టుపార్టీ వశంకాకతప్పదు. అది వారి కంచుకోట. కాగా, ఎవరు మరణం వల్లనైతే ఆ స్థానంలో ఖాళీ యేర్పడిందో ఆ గుంటూరు బాపనయ్యగారి సతీమణినే మార్క్సిస్టుపార్టీ అక్కడ నిలబెడుతుంది. అందునా, స్త్రీ అభ్యర్థులపైన మన ఓటర్లకు సానుభూతి ఎక్కువ!

1979 ఎన్నికల సంవత్సరంగా పరిగణిస్తే సమంజసంగా వుంటుంది. ఉపఎన్నికలు, పంచాయతీ ఎన్నికలు, మునిసిపల్ ఎన్నికలు – ఒకటే ఎన్నికల కోలాహలం సంవత్సరం పొడుగునా.

ఈసారి జరుగనున్న పంచాయితీ ఎన్నికలలో అభ్యర్థులకు పార్టీటిక్కెట్లు యివ్వబోతున్నారు. గ్రామీణప్రాంతాలలో పునాదులైన సరిగాలేని జనతా పార్టీకి యిది విషమసమస్య. మనదేశ రాజకీయాలకు సంబంధించినంత వరకు, పల్లెలను పట్టుకుంటేనే దేశాన్ని పట్టుకున్నట్టు ఈ దృష్టితో చూసినప్పుడు, రానున్న పంచాయితీ ఎన్నికలు రాష్ట్ర రాజకీయరంగంలో గొప్ప సంచలనాన్ని తీసుకురానున్నాయి.


పంచాయితీలంటే పల్లెలే. పల్లెలంటే రైతులు. రైతులంటే ధాన్యం. పండించిన ధాన్యాన్ని అమ్ముకోడానికి రాష్ట్రాలలోని

–తరువాత 7వ పేజీలో

మద్రాసులో
నెల్లూరు భోజనం
నెల్లూరు వాతావరణం
హోటల్ శ్యాం
(మాంసాహార భోజన, విడిది హోటల్)
జి. ఎన్. చెట్టిరోడ్, టి. నగర్, మద్రాసు–17.

ఫోను: 1895

మోటార్లు
మోనో బ్లాకులు
పిస్టన్ పంపులు
పంపులలో
అత్యుత్తమమయిన



'టెక్స్‌మో' TEXMO

కొరకు మమ్ము సంప్రదించండి

జయలక్ష్మి ట్రేడర్స్
కోఆపరేటివ్ బ్యాంక్ ప్రక్కవీధిలో
(మెసర్స్ సుందరరాజులు అండ్ కో ప్రక్కన)
గాంధీనగర్ - నెల్లూరు-1.

శ్రీ లక్ష్మీనృసింహాయనమః
శ్రీ వేదగిరి లక్ష్మీనృసింహస్వామి



కోటితులసి బిల్వదళార్చన
ఈవారం ఉభయదాతలు

20–12–78 తేది శ్రీ కామిశెట్టి ఆదిశేషయ్య, నెల్లూరు
21–12–78 తేది శ్రీ కొమ్మూరు వెంకటనర్సయ్య మిత్రబృందం, నెల్లూరు
22–12–78 తేది శ్రీ కోట వెంకటేశ్వర్లు, నెల్లూరు
23–12–78 తేది శ్రీ దొడ్ల చెంచురామిరెడ్డి, నెల్లూరు
24–12–78 తేది శ్రీ నాగారెడ్డి నర్సారెడ్డి, పిడతాపోలూరు
25–12–78 తేది శ్రీ తిరుపతి బలరామయ్య, దుర్గవరం
26–12–78 తేది శ్రీ నాయుడు దశరథరామిరెడ్డి, నెల్లూరు
27–12–78 తేది శ్రీ దర్శి నారాయణశెట్టి మిత్రబృందం, నెల్లూరు



కనపడుటలేదు

ఈ ఫోటోలోని మా అబ్బాయి 13 సం. ల వయసు, కాకీనిక్కరు, తెల్లషర్ట్ వేసుకొనియున్న చేబ్రోలు భాస్కరాచారి 20-11-78 తేదినుండి కనపడుటలేదు. వంటిమీద నల్లని మచ్చల మర్చలున్నవి. పోలికి తెలిపినవారికి తగుబహుమతినివ్వగలము.

భాస్కరా! మీఅమ్మ నీమీద దిగులుతో నున్నది. నిన్ను మేము ఏమి అనము. వెంటనే ఇంటికి వచ్చి మాకు సంతోషము కలిగించుము.

చేబ్రోలు బ్రహ్మాచారి
గ్రామం: గొమావరు, గంతవరం,
నెల్లూరుజిల్లా.

ప్రకటన

కోవూరు తాలూకా, పోతిరెడ్డిపాళెం కాపురస్థుడు దొర్నాదుల నాగయ్య ఉరఫ్ శ్రీరాములు కుమారుడు ద్రోణాదుల వేంకట సుబ్బయ్య ఉరఫ్ పొట్టెయ్య అనునేను ఈ క్రింది విషయములను యావన్మందికి తెలియజేయడమేమనగా:—

నాకు దొర్నాదుల పెంచలయ్య అను ఒక్కడే కుమారుడున్నాడు. నా భార్య సుబ్బరత్నమ్మ షుమారు 11/2 సంవత్సరముల క్రిందట గతించినది. నా కుమారుడు నాతో విడిపోయి షుమారు 15 సం॥ కాలమయినది. గత 15 సంవత్సరములుగా నా కుమారుడు వేరే గ్రామములో యుంటు తనే స్వంతముగ జీవనోపాధి చేసుకొనుచు తన భార్యబిడ్డలతో సంసారం చేయుచున్నాడు. నాకు అతనికి రక్తసంబంధంతప్ప ఆర్థిక సంబంధమేదియులేదు. నా స్వాధీనములోనున్న యావత్తు స్థిరచరాస్తులన్నీ నా స్వార్జితమవు ఆస్తులైయున్నవి. అందులో నా కుమారునకు ఏలాటి హక్కు స్వాధీనము లేవు. నాకు యిటీవల తెలియుటలో నా కుమారుడు అనేకులకు ఋణపడినట్టున్నూ తెలియుచున్నది. సదరు ఋణములు నన్ను ఏవిధముగను బద్ధగించవు. నా కుమారుని ఋణదాతలు నామీదగాని, నా తాలూకు స్వార్జితపు ఆస్తిపైగాని తమబాకీలు రాబట్టుకొనుటకు ఏలాటి అవకాశములేదు. నా యొక్క ఆస్తినిబట్టి ఎవరుగాని నా కుమారునికి అప్పులివ్వవలదని ఇందుమూలముగ అందరికి తెలియజేయడమైనది. నా కుమారుడు పెంచలయ్య తను వ్యాపారములో దెబ్బతినిపోయి, దుష్ప్రవర్తనకు లోనై వచ్చే నావద్దకువచ్చి నన్ను పైకము యివ్వమని బాధించుచు, ఇట్లు యివ్వకపోయెడల నన్ను కొట్టెదనని, చంపెదనని నాఆస్తి అనుభవములో ఆటంకము కల్పించెదనని బెదరించుచున్నాడు. అట్లు జరిగినయెడల నాకు ఏవిధమైన అపద కలిగినయెడల అది నా కుమారునివలననే జరిగినట్లు భావించుకొనవలసినది. నా తాలూకు ఆస్థి గురించి 1-7-77 తేది విల్లు వీలునామాకూడా వ్రాయించి యిచ్చియున్నాను.

ఇట్లు
దొర్నాదుల వెంకటసుబ్బయ్య

రసికరంజని గానసభ

(రిజిస్టర్డ్)
నెల్లూరు

వర్కునెంటు వందావీసులో 17-12-78 తేది సాయంత్రం 6 గంటలకు గాత్ర సంగీత కచ్చేరి.

శ్రీ యం. వి. రమణమూర్తి (AIR) గాత్రం.

శ్రీ అన్నవరపు రామస్వామి (AIR) వయొలిన్.

శ్రీ దండమూడి రామమోహనరావు (AIR) మృదంగం.

టిక్కెట్లు: రూ. 2, 3, టిక్కెట్లుదొరకు స్థలము: ద్వారకా హోటల్, వేద్య భవన్ దీలక్సులాడ్జి, కోమలవిలాస్ భోజన హోటల్ ప్రోగ్రాముడోజు హాలువద్దకూడా టిక్కెట్లు దొరకును.

రాయవరపు శంకరయ్య అండ్ సన్సు,

క్లాత్‌మర్చంట్స్, ట్రంకురోడ్డు-నెల్లూరు.

14-12-78 తేది జరిగిన డ్రాలలో గెలుపొందినవారి వివరం

19వ గ్రూపు, 12వ డ్రా నెం. 161. పేరు మైలవరపు వెంకటశేషమ్మ 20/6 బాలాజీనగరు, నెల్లూరు.

20వ గ్రూపు, 9వ డ్రా నెం. 35. శ్రీ యస్. కె. అబ్దుల్‌రషీద్, S/o Sk. హబీబ్ బాషా పంచాయితి సమితి ఆఫీసు వెంకటాచలసత్రం.

21వ గ్రూపు 5వ డ్రా నెం. 112. శ్రీ పి. పెంచలనరసింహం ఎ.డి. బ్యాంకు రాపూరు.

22వ గ్రూపు 2వ డ్రా నెం. 108. యస్కా జయకుమార్‌రెడ్డి C/o మస్తానమ్మ, తిప్పరాజువారి వీధి, నెల్లూరు.

సూచన: 23వ గ్రూపు ఆరంభింది పున్నాము సభ్యులుగా చేరండి.

నెల్లూరు ప్రి. డి. ము. కోర్టులో
E. P. 36/78
O. S. 847/76

దంతి శ్యామసుందరకుమారు —వాది.
శ్రీమంతుల పుల్లయ్యాచారి —ప్రతివాది.

ఈనెంబరున ప్రతివాదితాలూకు దిగువ షెడ్యూలు దాఖలాస్థి ఆస్తిని 22-1-1979 తేది ఉదయం 11 గంటలు మొదలు పై కోర్టువద్ద బహిరంగముగా ఏలం వేయబడును. పాటదార్లు హాజరై పాట పెట్టుకొనవచ్చును.

షెడ్యూలు

నెల్లూరు డి రి. యిలాకా ముత్తుకూరు స. రి.లో చేరిన నెల్లూరు తాలూకా సర్వేపల్లి బిట్ II పంచాయితీలో చేరిన సర్వేపల్లి బిట్ II గ్రామపొలంలో కోరుమెట్ట నె 286 రు పట్టా సర్వే నెం. 1576 రు య 5-18 ట్లు. సర్వే నెం. 1577 రు య 3-38 ట్లు సర్వే నెం. 2948 రు య 3-08ట్లు, నెం. 276 రు పట్టా సర్వే నెం. 1574రు య1-98ట్లు కుల్లు య13-62 ట్లకు హద్దులు:- [తూ-ద] రొంటగుంట [ప] యీ భూమికి సంబంధించిన ఏకుగుల బావి [ఉ] వేదోటమ్మ దేవాలయం కొంత వరకు గ్రామం కొంతవరకు యీ లోని య 13-62 ట్ల భూమిన్ని, యిందుకు సంబంధించిన సీటిపారుదల కాలువ వగైరా మార్కులున్నూ-

వాదికిమ్మత్తు రు 7000-00
అమీనా కిమ్మత్తు రు 10000-00
—కె శంకరరెడ్డి అడ్వకేటు

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు 25-00
6 మాసములకు	రు 13-00
విడిప్రతి	రు 00-60

గ్రుడ్డిదర్బారుగా సాగుతున్న ఒంగోలు మునిసిపాలిటీ!

ఒంగోలు టౌన్ పరిస్థితి 'నానాటికి తీసికట్టు నాగంభొట్లు' అన్నట్టు తయారవుతూంది. జిల్లాకేంద్రం అందునా క్రొత్తగా ఏర్పడిన జిల్లాకేంద్రం. ఎంత పరిశుభ్రంగా ఆరోగ్యవంతంగా, నయనానందకరంగా ఉండాలి! కాని పరమ దండాలంగా, దుర్గంధభూయిష్టంగా, అనారోగ్యకూపంగా తయారవుతూంది.

మునిసిపాలిటీ నిద్రపోతూందో ఏమో తెలియదు కాని, టౌన్లో ఎక్కడబట్టినా చెత్తాచెదారం కుప్పతిప్పలుగా పడివుంటుంది. మురికికాల్వలు శుభ్రపరచ్చేదిక్కు లేదు. ఎప్పుడూ ఝుమ్మంటూ ఈగలు దోమలు!

ఒంగోలు ఒకప్పుడు ఎద్దులకు ప్రఖ్యాతిగా ఉండేది. ఇప్పుడు దోమలకు ప్రసిద్ధి కెందింది. అందులోను ఇవి స్పెషల్ దోమలు. ఒంగోలు దోమ కుట్టిందంటే దబ్బణంతో దిగబొడిచినట్లే! కుట్టినచోట కదుముగట్టి మూడురోజాలు మంటం ఎక్కాల్సిందే! మునిసిపాలిటీవారు ఈ దోమాయద్యాన్ని అరికట్టడానికి దోమతలకాయంత కృషి అయినా చెయ్యడంలేదు.

దోమల తర్వాత పందులు ఈ నగరాన్ని పాలిస్తున్నాయి. ఎక్కడ జట్టినా వరాహావతారాలే! అవి ఒంగోలునాగరికతకు చిహ్నాలుగా నడివీధుల్లో స్వైరవిహారం సాగిస్తుంటాయి. మురుగుకాల్వలను సగం శుభ్రంచేసి వదిలేస్తాయి. ఆ మురుగంతా ఒకచోట చేరుతుంది. అందులో స్వేచ్ఛగా పొర్లాడి దొర్లాడిన పందులు, ఆ మురుగును వీధుల్లోకి చిమ్మడమేగాక, ఆ వాసనను ఇళ్ళలోకికూడా సరఫరా చేస్తుంటాయి.

రోడ్డుపరిస్థితి అధ్వాన్నం. వాటిని గూర్చి పట్టించుకునే నాధుడే లేడు. అసలు ఆరోగ్యానికి పరిశుభ్రతకే గతిలేకపోతే రోడ్లు పార్కులు బాగలేవని వాపోయే అవకాశం ఎక్కడుంది?

దోమలు నశించడానికి ఏవో మందులు తెచ్చామని మునిసిపాలిటీవారు చెప్తుంటారు కాని అవి ఎప్పుడూ వాడినట్టు కనిపించదు. కనీసం మురికికాల్వలమీద ఇంత డి.డి.టి. చల్లిన పాపాన పోయినట్టుకూడా వుండదు.

ఇంతకూ ఈ మునిసిపాలిటీ ఇంత దరిద్రంగా అస్తవ్యస్తంగా వుండడానికి కారణం పాలకులే! మునిసిపల్ అధికారులు టౌను బాగోగుల్ని గూర్చి పట్టించుకోవడం ఎప్పుడో మానేశారు. క్రింది ఉద్యోగులు పనిచేస్తున్నారా లేదా అని తనిఖీ చేసేవారు లేక; పనిచేయనివారిమీద చర్యతీసుకునేది లేదు. అధికారులు టౌన్లో తిరగడం, ప్రజల ఇబ్బందులు తెలుసుకోవడం, టౌన్ పరిస్థితి అర్థంచేసుకోవడమన్నదే లేదు. అంతా గుడ్డి దర్బారుగా సాగుతూంది పాలన. హెల్తాఫీసరుగారికి పక్షపాతం. మనిషి సహాయం లేనిదే ఆయన ఆఫీసుకేరాలేడు. ఇక ఆయన టౌన్లో తిరిగేదేమిటి? ప్రజారోగ్యం కాపాడేదేమిటి? ఆరోగ్యశాఖలో నిర్లక్ష్యం రోజురోజుకూ ప్రబలిపోతూంది. ప్రజారోగ్యం కాపాడడానికి కనీస చర్యలైనా తీసుకోవడం లేదంటే, ఇక దీన్ని మునిసిపాలిటీ అనాల్నా, ముదనష్టపాలన అనాల్నా?

తప్పించుకపోయిన 'టైగర్'!

టైగర్ నాగేశ్వరరావు అట. దొంగతనాలు చెయ్యడంలో అగండుడట. పోలీసు ఎన్నివలలువేసినా చిక్కకుండా దొరక్కుండా మాయమవుతాడట.

మొన్న 4తేది రాత్రి టైగర్‌ను పట్టుకోడానికి ఆ దోర్నాగేంద్ర చక్రవర్తిని పట్టుకోడానికి దీర్ఘాల పోలీసు పెద్దయెత్తున ప్రయత్నం చేసింది. దీర్ఘాలలోని బిట్టిపేటలో ఒక వుంపుడుగత్తె యింట్లో ఈ టైగర్ నిద్రిస్తున్నదన్నవార్త వచ్చిందట!

అర్ధరాత్రిసమయంలో సర్కిల్ ఇన్స్పెక్టరు వగైరా సిబ్బంది సదరు వుంపుడుగత్తె పూరిల్లు చుట్టుముట్టినారట. ఆ పూరింట్లో ఉంపుడుగత్తె వుందోలేదో కాని టైగర్ మాత్రం వుండిందట. పోలీసు అలికిడి విని అతను రివాల్వర్‌తో తలుపుదాటుకువెళ్ళి, లోపలికివెళ్ళిన సి. ఐ., కానిస్టేబిల్, సుబ్బారావు, ఐకరయ్య అనే వ్యక్తులమీద రివాల్వర్ పేల్చాడట. సుబ్బారావుకు, ఐకరయ్యకు గుండుదెబ్బలు తగిలాయి. టైగర్ నాగేశ్వరరావు సినిమా హీరోమాదిరి చెంగున దూకి పారిపోబోయాడట. వెనువలకావలా వున్న స్వాములు అనే కానిస్టేబిల్ నాగేశ్వరరావు మెడ వాటేసుకున్నాడట.

ఐనా టైగర్ చిక్కలేదట! అతను ప్రతిరాత్రి శరీరానికి ఆముదం పట్టించుకొంటాడట. పట్టుకున్నా తప్పించుకోడానికి ఆ ఉపాయం కనిపెట్టినట్టున్నాడు. అది ఇప్పుడు పనికొచ్చింది. కానిస్టేబిల్‌కు దొరికినట్టేదొరికి, ఆముదం సాయంతో జారుకున్నాడట.

ఇదీ తప్పించుకున్న టైగర్ కథ. ఒంగోలు డి. యస్. పి శ్రీ కె. ఎల్. రెడ్డి ఈ టైగర్ను త్వరలోనే పట్టుకోగలమని అంటున్నారు. చూద్దాం మరి!

ఒంగోలువార్తలు

జిల్లాగ్రంథాలయ కార్యదర్శి

జిల్లాగ్రంథాలయసంస్థ కార్యదర్శి శ్రీ ఎం. శ్రీహరిని కర్నూలుకు బదలీచేశారు. శ్రీహరి కేవలం ఒక ఉద్యోగిగాకాక, నిస్వార్థసేవకుడుగా గ్రంథాలయ సంస్థ అభివృద్ధికి కృషిచేసినవాడు. కేంద్రగ్రంథాలయ భవననిర్మాణానికి నిధులు ప్రోగుచేసి, ఏనాడోవేసిన పునాదిరాయికి ప్రయోజనం కల్పించగలిగినవాడు ఆయన. నిధిసేకరించి, ప్రభుత్వానికి అప్పచేశాడు; ఇంతలోనే ట్రాన్స్‌ఫర్ వచ్చింది.

ఆయన స్థానంలో కార్యదర్శిగా శ్రీ వెంగా వెంకటప్పయ్యను నియమించారు. వెంకటప్పయ్యకూడా గ్రంథాలయోద్యమ కారుల్లో ఒకరు; గ్రంథాలయ నిర్వహణలో సుప్రసిద్ధుడు.

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులుగా ఇందిరా కాంగ్రెసుకు చెందిన షేక్ మహమద్ గౌస ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

దర్శికి కాలేజి కావాలి!

కాలేజి కావాలని దర్శి గ్రామస్థులు కోరుతున్నారు. ప్రభుత్వమేమో 50 వేల విరాళం చెల్లించండి, కాలేజి పెడతాం అంటూంది. దర్శి భూస్వాములు 50 వేలు కాదుగదా, 50 పైసలుకూడా ఇవ్వడానికి సిద్ధంగాలేరు. కాలేజి లేకపోతే వాళ్ళకొచ్చే నష్టం, కష్టం ఏమీలేదు. తమ బిడ్డల్ని ఎంతదూరమైనా పంపించుకొని చదివించుకోగల స్తోమతవుంది వాళ్ళకు. ఇబ్బంది పడేదంతా పేదసాదలు, మధ్యతరగతివారు.

దర్శిలో కాలేజి లేనందువల్ల, పరిసర ప్రాంతాలకు చెందిన పిల్లకాయలు ఏటా దాదాపు వందమందిదాకా పైచదువులకు నోచుకోలేకపోతున్నారు. దర్శి అసలే వెనకబడిన ప్రాంతం. విరాళం యివ్వందే కాలేజి లేదు అనే పద్ధతిని, కనీసం వెనుకబడిన ప్రాంతాలకైనా లేకుండాచేయాలి. లేకపోతే, ఇక శతాబ్దానికైనా దర్శికి కాలేజి వచ్చేయోగం వుండదు.

ప్రభుత్వం ఉదారంగా వ్యవహరించాల్సిన విషయమిది.

విద్యార్థుల మహాసభలు

డెమొక్రటిక్ స్టూడెంట్స్ ఆర్గనైజేషన్ అనే విద్యార్థి సంస్థ మహాసభలు 8 తేది ఒంగోలు తాతా లక్ష్మీవరప్రసాద్ కళ్యాణ మంటపంలో జరిగాయి.

బ్రిటిష్‌వారు ప్రవేశపెట్టిన విద్యావిధానాన్నే ఈ నాటికీ గుడ్డిగా అనుసరిస్తూ, నిరుద్యోగుల్ని తయారుచేసే కార్ఖానాలుగా విశ్వవిద్యాలయాలు తయారవుతున్నాయని విద్యార్థి నాయకులు విమర్శించారు. రాజకీయపార్టీలు తమ స్వార్థంకోసం విద్యార్థులను, విద్యాసంస్థలను వినియోగించుకొంటున్నాయనికూడా వారు అన్నారు సంఘి మాటఅన్నారు. తమ సంస్థ రాజకీయాలకు అతీతంగా వుండి, విద్యార్థి

—కారపు 12వ పేజీలో



ఈనెల 1 తేదీన హైదరాబాదులో వ. శి. క్రిస్ టియేటర్స్ అనే సాంస్కృతికసంస్థ ఆధ్వర్యాన ప్రఖ్యాత జర్నలిస్టు జమీన్‌రైతు సంపాదకులు నెల్లూరు వెంకటేశ్వరరావు గారి 71 వ జన్మదినోత్సవం వేడుకగా జరిగింది. ఆ సభలో నార్లను మెమెంటోతో సత్కరిస్తున్న నెల్లూరీయుడు తిక్కవరపు సుబ్బరామరెడ్డి. సభను ప్రారంభించిన గవర్నర్ కె. సి. అబ్రహాం, అధ్యక్షించిన ప్రధాన న్యాయమూర్తి అవుల సాంబశివరావు

దారితప్పిన ప్రయాణికులు!

అనకాపల్లి సమీపాన కొత్తూరు అనే కుగ్రామంమీద ఇటీవల కొందరు కళాశాల విద్యార్థులు సాయుధపాణులై వీరావేశంతో స్వైరవిహారం చేశారు. వాళ్ళు చేయని దౌర్జన్యం, దురాగతం లేదు. వందకు పైగా ఇళ్లు-నిరుపేదల పూరిళ్లు నేలమట్టం చేశారు; గ్రామస్థులను అమానుషంగా కొట్టారు, రాక్షసంగా హింసించారు; స్త్రీలపట్ల అసభ్యంగా ప్రవర్తించారు. అటవికం, అరాచకం పరాకాష్ఠ నందుకొన్నాయా అనిపిస్తుంది ఆ సంఘటన వింటుంటే! వెనకటిరోజుల్లో పిండారీలు ఉచ్ఛృంఖలపడి నానా బీభత్సం చేసేవారని చరిత్రలో చదువుకుంటాము. అది ఇంతకంటె ఘోరంగా, హీనంగా, దారుణంగా ఉండివుండదేమో! ఇంతకూ ఈ దౌర్జన్య కాండకు కారణం ఏమిటో తెలుసా? ముందురాత్రి ఆ ఊళ్ళో ఏదో నాటకం చూడ్డానికి కాలేజీ విద్యార్థులు వచ్చారట. వాళ్ళు ఆడవాళ్ళను గలాటా చేశారట; దాన్ని ఆ గ్రామస్థులు మందలించారట. అంతే, మర్నాడు ఆ విద్యార్థులు ఈ అరాచకానికి దిగారు.

దీన్నొక చెదురుమదురు ఘటనగా తీసుకోడానికి లేదు. ఇటువంటి ధోరణి-ముఖ్యంగా కళాశాల విద్యార్థుల్లో, నిరుద్యోగులైన యువకుల్లో-ఇటీవల జాస్తిగా కనబడుతూంది. సమస్య తమకు సంబంధించిదైనా, కాకపోయినా, ముట్టమొదట విద్యార్థులు రంగంలో దిగుతున్నారు. ఎక్కడ, ఎవ్వరు ఏ ఉద్యమం తలెత్తినా దానికి విద్యార్థులే ఊపిరి అవుతున్నారు. విద్యార్థులను అడ్డంపెట్టుకొని అరాచక రాజకీయ వర్గాలు, అసాంఘిక శక్తులు తమ కార్యకలాపాలను నిరాఘాటంగా కొనసాగించుకుంటున్నాయి. దేశంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి కానవస్తూంది. విద్యార్థుల, యువజనుల ఆందోళనలతో దేశం వ్యాకులమై పోతూంది. ఇది ఎక్కడికి దారితీస్తుందో, ఈ దేశానికి ఏగతి పట్టబోతుందో ఊహించడానికికూడా వీలుకానివిధంగా వుంది నేటి సామాజిక పరిస్థితి.

ఒకప్పుడు విద్యాలయాలు సాంస్కృతిక కేంద్రాలుగా విలసిల్లుతుండేవి. అభ్యుదయభావాలకు ఆలవాలంగా ఉండేవి; సంస్కరణోద్యమాలకు పట్టుగొమ్మలుగా ఉండేవి. మంచిపనికి విద్యార్థుల మద్దతు సంపూర్ణంగా లభిస్తుండేది. విద్యార్థులలో దృఢమైన రాజకీయాభిప్రాయాలు, ఆదర్శాలు ఉండేవికానీ, ముఠా రాజకీయాలకతీతంగా వుండేవారుకారు. తమ వ్యవహారాల్లో, సమస్యల్లో రాజకీయవాదులనుకానీ, అసాంఘిక శక్తులనుగానీ జోరబడనిచ్చేవారుకారు.

క్రమేణా ఆ విలువలన్నీ నశించిపోయి, వాటి స్థానంలో అరాచకత్వం, అసహనం, అసాంఘిక ధోరణి చోటు చేసుకున్నాయి; వైషమ్యాలు, విద్వేషాలు, హింసాప్రవృత్తి పెరిగిపోయాయి.

ఈ పరిణామానికి కారణాలు అనేకం. సామాజిక పరిస్థితులు ప్రధాన కారణం. ఈ ముప్పయ్యేళ్ళలో యువతరం నిరాశా నిస్పృహలకు లోనయ్యే పరిస్థితులు దేశంలో దట్టంగా ఏర్పడ్డాయి. నిరుద్యోగం, నిర్హ్యాపారత, శూన్యభవిష్యత్తు యువకులమీద గాఢమైన ప్రభావం కల్గించాయి. వారికొక గమ్యమంటూ లేకపోయింది. పైగా, దేశంలో అన్నిరంగాల్లోను ప్రబలిపోయిన అవినీతి యువతరాన్ని నైతికంగా పతనం చేసింది. పాలకుల్లో అవినీతి, అక్రమపక్షపాతం యువకుల్లో హృదయ వైకల్యానికి దారితీశాయి. దీనికితోడు దేశంలో ఆర్థిక సంక్షోభంవారిని మరింత క్రుంగదీసింది; అక్రమార్జన, అన్యాయపాలన పెరిగిపోవడం ఆందోళన కల్గించింది.

ఈ సామాజిక పరిస్థితులవల్ల వారు దారితప్పిన ప్రయాణికులయ్యారు; గమ్యం ఎరగని బాటసారులయ్యారు. ఈ పరిస్థితిని రాజకీయవాదులు తరచు తమ స్వార్థానికి ఉపయోగించుకోవడం మొదలుపెట్టారు. వారికి ఎప్పుడు ఏ అసంతృప్తి కల్గినా విద్యార్థులను రెచ్చగొట్టి తమ ప్రయోజనాలను తీర్చుకోవడం నేర్చుకున్నారు. మొన్నమొన్న నెల్లూరుజిల్లాలో జరిగినదానితో ఒకసారి వెనుదిరిగి చూసుకుంటే ఇది మరింత స్పష్టమవుతుంది. అసలు ఏ సమస్యమీద తాము సమ్మెకు దిగామోకూడా తెలియని విద్యార్థులు చాలామంది ఉన్నారు. ఎందుకు తాము ఊరేగింపుగా వెళ్తున్నామో, ఎక్కడికి వెళ్తున్నామో, ఏమి చెయ్యబోతున్నామో తెలియని విద్యార్థుల సంఖ్యే జాస్తిగా ఉండింది, మొన్నటి అలజడిలో! వారు రాజకీయవాదుల చేతుల్లో కీలుబొమ్మలయ్యారు; వారి స్వార్థానికి అనవసరంగా ఉపయోగపడ్డారు.

సామాజిక పరిస్థితులు మారనిదే ఈ అసహనం పోదు. ఐతే అంతవరకు నిస్సహాయంగా ఉండాల్సిందేనా? అంతదాకా ఈ అరాచకాన్ని, దౌర్జన్యాలను కళ్ళప్పగించి చూస్తుండాల్సిందేనా? విద్యార్థులకు, యువకులకు ఎదురుచెప్పే ధైర్యం ఎవరికీ లేకపోతూంది. అగ్ని

జనార్దన రైతు

పర్వతం మాదిరి ఉన్న విద్యార్థిలోకం అతి ప్రమాదకరమైందని, దానితోటి ఎవరూ పోలేరని ఒక అభిప్రాయం ఏర్పడిపోయింది.

అందువల్లనే అనకాపల్లి సంఘటనలు, నెల్లూరుజిల్లా అలజడులకు అవకాశం కల్గుతూంది. న్యాయమైన కోర్కెలకోసం పోరాడేవారిని సమర్థించితీరాలి. కాని అరాజకత్వమే లక్ష్యంగా వ్యవహరించే వారి విషయంలో దాక్షిణ్యం తగదు. విద్యార్థుల్లో క్రమశిక్షణను పునరుద్ధరించడానికి ప్రభుత్వాలు కృషిచేయడంతో పాటు, అరాచక ధోరణులను అరికట్టడానికికూడా తీవ్రమైన చర్యలు తీసుకోవాలి. ★

ఐతేఏం-అంటే సరిపోతుందా?

కేంద్ర మంత్రివర్గంలో చేరే ప్రసక్తి ఒకలేదని చరణ్‌సింగు చేసిన ప్రకటనకు ప్రధాని మొరార్జీ 'ఐతే ఏం...?' అని వ్యాఖ్యానించాడట. అది మొరార్జీ స్థిరవ్యక్తిత్వానికి చిహ్నంగా కొందరు భావిస్తుంటే, మరికొందరు మొండితనానికి గుర్తుగా అనుకుంటున్నారు. దేశానికి నాయకత్వం వహిస్తున్నవారు స్థిరచిత్తులైవుండాలి; ఎటువంటి పరిస్థితులనైనా ధైర్యంతో ఎదుర్కొనగల్గే గుండె దిటవు కల్గివుండాలి. మొరార్జీ అటువంటి ధైర్యశాలి అన్నది నిర్వివాదాంశం.

ఐతే దాంతోపాటు కొన్ని మెళకువలు కూడా ఉండాలి నాయకునికి. తాను పట్టిన కుందేటికి మూడేకాళ్ళు అనేరకం - అనిపించుకొన్నతడు జాతీయనాయకుడు కాడు గదా, పంచాయతీ నాయకుడు కూడా కాలేడు. మొరార్జీలో అటువంటి పట్టువిడుపులు, లౌక్యంలేవని ఇప్పటికి చాలాసార్లు రుజువైంది. చరణ్‌సింగ్ వ్యవహారంలో అది మరొకసారి తేటతెల్లమైంది.

'ఐతేఏం.?' అని మొరార్జీ ఎట్లా అనగల్గాడో ఆశ్చర్యంగా ఉంది. జనతాపార్టీ ఆవిర్భావానికి మూలకారకుల్లో చరణ్‌సింగ్ ఒకరు. ఆనాడు ఆయన హాస్పిటల్లోవుండి, నాయకుని ఎన్నికలో మొరార్జీపట్ల మొగ్గు చూపబట్టి నాయకత్వం ఎన్నిక నిరాఘాటంగా సాగింది; మొరార్జీకి ప్రధాన మంత్రిత్వం దక్కింది. ఈ దేశరాజకీయాలను ఒక పెద్దమలుపు తిప్పడంలో మొరార్జీ కంటె కీలకమైన పాత్ర వహించినవాడు చరణ్‌సింగ్ అన్నది నిస్సంశయం.

చరణ్‌సింగుతో మొరార్జీకి విభేదాలు రావడమే జనతాలో ముసలం. అగ్రనాయకులు కాస్త వివేచనతో వ్యవహరించివుంటే, తమ మొండి పట్టుదలలు మానుకొని, పార్టీ శ్రేయస్సును దృష్టిలో వుంచుకొని వుంటే ఈనాడు పార్టీ, ప్రభుత్వం ఈ స్థితిలో వుండేవికావు. ఒకప్పటి కాంగ్రెసు పార్టీకంటె హీనమైనస్థితిలో జనతాపార్టీ వుందంటే దానికి కారకుల్లో మొరార్జీ

జనవాణి

మొదటివారు. పతనంకావడానికి కాంగ్రెసుకు తొంబయ్యేళ్లుపడ్తే, జనతాకు తొంభైవారాలైనా పట్టలేదు. జనా అగ్రవృద్ధ నాయకుల్లో ఆత్మపరిశీలన కల్గలేదంటే ఏమనుకోవాలి?

జగ్జీవన్‌రామ్‌వంటి అవకాశవాదికి ప్రాధాన్యతయిచ్చి, చరణ్‌సింగ్ వంటి నిష్కల్మష రాజకీయనాయకుణ్ణి దూరం చేసుకోవడంలోనే మొరార్జీ తత్వం అర్థమవుతుంది. జనతాపార్టీ పుట్టుకకు కారకుడు చరణ్‌సింగేకాని, జగ్జీవన్‌రాంకాదు. అవకాశందూకి పదవదాటినవాడు జగ్జీవన్‌రాం. పైగా ఆయన రాజకీయజీవితంలో ఎన్నోమచ్చలున్నాయి.

మొరార్జీ నీతులువల్లిస్తాడు. కానీ తనచుట్టూ అవినీతిపరులకే స్థానం కల్పించి, చరణ్‌సింగువంటి నీతివంతుల్ని దూరంగా వుంచడం ఏమిటీ?

మంత్రిపదవిలేకున్నా పార్టీనుంచి వైదొలగవన్న చరణ్ వైఖరినీ అభినందించాలి. ఆయన పార్టీనుంచి వైదొలగితే అది కుక్కదింపిన విస్తరి అవుతుంది. మొరార్జీ మొండితనం మరికొంతకాలం కొనసాగితే అది అనివార్యమవుతుందేమో?

'అయితేఏం?'-అంటే సరిపోదు. రాజకీయచాతుర్యంతో అందర్నీ కూడగట్టుకరావాలి. అది నెహ్రూలో పుష్కలంగా ఉండేది. అందువల్లనే నెహ్రూ తిరుగులేని నాయకుడు కాగల్గాడు; ఎన్నోలోపాలున్నా అందరికీ మార్గదర్శకుడు కాగల్గాడు. మొరార్జీకి అనుభవంవుంది; నిర్మోహమాటం ఉంది; పట్టుదలవుంది. ఐతే అవి పెడదారినిపడుతున్నాయి గనుకనే ఆయన సర్వజనప్రియుడుకాలేక పోతున్నాడు. మొరార్జీ ప్రధానికావచ్చు; కానీ నాయకుడు కాలేడు. ఆయనవైదొలగనిదే జనతాపార్టీకి గండం గడవదు.

—ఒక భారతీయుడు.

కావలి - ఆత్మకూరు

కావలినుంచి ఆత్మకూరుకు వెళ్ళాలంటే నెల్లూరుద్వారాతప్ప మరొక మార్గంలేదు. దూరం షుమారు 70 మైళ్ళు వుంటుంది.

ఈ దూరాన్ని సగానికిసగం తగ్గించే మార్గంఉంది. ఇప్పుడు కావలినుంచి మనుబోలుపాడుదాకా రోడ్డువుంది. ఇటీవల కొంతకాలం ఆరోడ్డుమీద బస్సుకూడా నడిచింది. ఆ రోడ్డును శ్రీకొలనుదాకా పొడిగిస్తే, కావలినుంచి చిట్రగుంట, జక్కపల్లిగూడూరు, మనుబోలుపాడు, శ్రీకొలను, హసనాపురం, ఎ. ఎస్. పేట మీదుగా ఆత్మకూరు చేరుకోవచ్చు. ఈ మార్గం 35 మైళ్లు వుంటుంది.

దీంవల్ల దూరం తగ్గడమేకాక, హసనాపురం కూడలి అవుతుంది. అందువల్ల సంగం, కలిగిరి వెళ్ళే ప్రయాణీకులకు సౌకర్యంగా ఉంటుంది. అట్లాగే ఈ రోడ్డుకు చెన్నూరునుంచి కాట్రాయపాడు వద్ద లింక్‌రోడ్డు ఏర్పరిస్తే, బుచ్చి వెళ్ళేందుకు, రంగసముద్రం, బోగోలు ఫిర్కాల వారికీ సౌకర్యం. అదేవిధంగా ఎ. ఎస్. పేటనుంచి అబ్బీపురం, గుడిపాడుమీదుగా కలిగిరివద్ద కొండాపురం రోడ్డుకు లింక్

-తరువాత 12 వ పేజీలో

బర్మా తెలుగులు-మన బంధుత్వం

'మల్లంపల్లి పరిశోధనాశకలం' (డిసెంబరు 8) చదివి ఆనందించినవాళ్ళలో నేనొకణ్ణి. ప్రత్యేకించి నా ఆనందం నాది. ఎందుకనంటే-ఇటీవల కావలిలో జరిగిన

మేము-మీరు

నెల్లూరు జిల్లా చరిత్రసదస్సులో నేను ఏర్పాటుచేసిన చిన్న ఎగ్జిబిషన్‌లో - ఇంత కాలం మరుగునబడి వుండిన ఆ మల్లంపల్లి

-తరువాత 12 వ పేజీలో

శ్రీ వేదగిరిపై కోటిపూజలు

అసంఖ్యాక భక్తజన సందోహములారా! రండు, శ్రీ స్వామివారి దివ్య మంగళ విగ్రహమును దర్శించరండు. ఆబాలగోపాలంవచ్చి కన్నులపండువుగా కోటిపూజ కమనీయ శోభా వైభవములను తిలకింపరండు. రాష్ట్రం నలుమూలలనుండికూడా ఇప్పటికే ఎందరో ప్రముఖులు, మహనీయులు విచ్చేసి శ్రీ స్వామివారి కటాక్షవీక్షణములనంది యున్నారు.

కోటిపూజా కార్యక్రమంలో 14 రోజులలో ఇప్పటికి మొత్తం 36 లక్షలకు పైగా విష్ణు సహస్రనామ పూజ జరిగింది. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామివారి కోటిపూజా వైభవ విశేషాలను తిలకింప సకుటుంబ బంధుమిత్ర పరివారంగా తరలిరండి! శ్రీ స్వామివారి అనుగ్రహానికి పాత్రులై తరించండి!

వేదగిరిపై ఆదిదేవుని పాదపూజలు - జరుగుచున్నవి.
పాదపూజలు భక్తకోటికి కోటిపూజల రూపమైనవి
కోటిపూజలు శ్రీ నృసింహుని కరుణకృపాకటాక్షపాత్రమైనవి
తగినరీతిని భక్తకోటుల తట్టిపిల్చి లేపుచున్నవి
లక్షపూజలు దక్షతకు ప్రత్యక్షరూపము కోటిపూజలు
అపర వైకుంఠవాసుడు ఆదిదేవుడనంగ నృహరియె.

వేదగిరిపై ఆదిదేవుని

అంతరంగ విశుద్ధి కల్గిన అర్చనలకిది ఫలితరూపము
తన సంకల్పాత్మసిద్ధికి చూడచక్కని ఉదాహరణము
ఎంతవైభవ మెంతప్రాభవ మెంత శోభాసమన్వితమిది.
దాన ధర్మదయాప్రపూర్ణుల మానవతకే నిలయమైనది.

వేదగిరిపై ఆదిదేవుని

కశ్యపాదుల హోమకుండము - లందు వెల్వడినట్టి జ్యోతియే
ఉత్తరాభిముఖమ్ముగానొక గుహను దరిసెను. మూర్తివెలసెను
వెంటవచ్చిన కశ్యపాదులు వెంటనే అట ప్రతిష్ఠించిరి.
ఆ ప్రతిష్ఠామూర్తియే మన ఆదిలక్ష్మీ నృసింహస్వామి

వేదగిరిపై ఆదిదేవుని

'వేదగిరి' యను పేర వెలసిన - పరమపావన పుణ్యక్షేత్రము
జ్ఞాననిధియౌ భానుశేఖరు చదలనింపెను తీర్థరాజము
ఒక్కటొకటిగపలయు వసతుల, పెక్కిటిని సమకూర్చుకొన్నది
అడుగడుగ నిర్మాణకార్యము లెన్నిటినో తలపెట్టియున్నది
సాధుసజ్జన సరసహృదయుల కాగ మన సుస్వాగతమ్మిది.

॥ వేదగిరిపై ఆదిదేవుని పాదపూజలు జరుగుచున్నవి ॥
పాదపూజలు భక్తకోటికి కోటిపూజల రూపమైనవి.

ఉంగుటూరి వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రి.

HORSLEY HILLS SCHOOLS

HORSLEY HILLS (P.O), CHITTOOR. Dt. (A.P.)

This school is affiliated to the council for Indian School certificate examination, New Delhi. It is an English Medium Residential School run on public school lines for Boys and Girls.

There will be few admissions to class I to VI for the academic year 1979.

For particulars please contact:

—PRINCIPAL.

ఉత్తరే రామచరితే...

సంస్కృత నాటక కవులలో భవభూతిదొక ప్రత్యేకస్థానం!

బలేర్పాటితం తిక్కవరపు రామరెడ్డి గారు డిసెంబరు 9 శేదీన స్వర్గస్తులయారు. అనాటినుంచి ఆయన వర్ధంతిని సాహిత్య పరంగా, తిక్కన సాహిత్య సదస్సు అధ్య ర్యాన జరిపి, ఒకర్నో ఇద్దర్నో కవిపండి తుల్ని సన్మానించే ఆనవాయితీ దాక్టరు బెజ వాడ గోపాలరెడ్డిగారు ఏర్పర్చారు. ఈసారి ఆ వర్ధంతిని సంస్కృత సారస్వతానికి అనుబంధించారు. సంస్కృత సాహిత్యం గూర్చి ఉపన్యాసం ఏర్పాటుచేసి, వక్తను సన్మానించే పద్ధతిని ప్రవేశ పెట్టారు. మొన్న 9 శేది పురమందిర పఠనా లయంలో గోపాలరెడ్డిగారి అధ్యక్షతన జరి గిన వర్ధంతిలో విద్యత్ శిరోమణి, విన్నూరు బి. వ. హైస్కూలు పండితులు శ్రీ బిరాజనపల్లి రంగాచారి ఉత్తరరామ చరితను గూర్చి ప్రసంగించి, గోపాలరెడ్డి గారి సన్మానం స్వీకరించారు.

రంగాచారిగారు ఉభయ భాషల్లోను తల స్పర్శమైన పాండిత్యం గలవారు. గూడూరు సంస్కృత సమ్మేళనాటీ ఉపాధ్యాయ, గూడూరు సాహిత్య వేదికలకు వేడుకలకు ఊపు ఆయన. ఆయన ఉపన్యాస సారాంశం ఇది–

సంస్కృతం భారతీయ సంస్కృతికి దర్పణంవంటిది. ఆ భాషలో వెలసిన కావ్యేతి హాసాలు, పురాణాలు సత్యధర్మాలకు కాణ లుగా వున్నాయి. ఈ వాఙ్మయంలో విల సిల్లిన సాహిత్యప్రక్రియల్లో నాటకం ప్రత్యేక స్థానాన్ని సంతరించుకుంది.

గీర్వాణ నాటక వాఙ్మయంలో భవభూతి విశిష్టస్థానాన్ని ఆక్రమించుకొన్న మహా కవి. వాల్మీకి విరచితమైన ఉత్తరకాండ గాథను స్వీకరించినప్పటికీ ఉత్తర రామ చరితలో సీతారాముల పునస్సంయోగాన్ని కల్పించి నాటకాన్ని సుఖాంతం చేశాడు. కథను తన లక్ష్యానికి అనుగుణంగా మలచుకొని రసమునకు, పాత్రౌచిత్యానికి తగిన స్థానాన్ని కల్పించాడు. ఉత్తరరామ చరిత నాటకంలో భవభూతి నాటించిన అద్భుత కల్పనల్లో చిత్రదర్శన వృత్తాంతం, అంతర్నాటిక ఆ మహాకవి ప్రత్యేకతను చాటుతాయి. అరణ్యవాసంలోని పర్వత ప్రాంతాలు, నదీతీరాలు, నీవార ముష్టింప చలా, నియమైక జీవనులైన ఆశ్రమవాసుల అతిధిసత్కారాలు మొద లైన అంశాలు చిత్రదర్శనంలో సీతారాముల స్మృతికి రావడానికి కారణమౌతాయి. గోదా

> **నెల్లూరులో సంస్కృత సాహిత్యసభ**

వరీ పులిన స్థలాలలో, గాఢ పరిష్వంగము లలో. అంతులేని సంభాషణలలో రాత్రి అంతా గడిపిన మధురానుభూతి వారి హృదయాలలో పునరుద్బుద్ధమవుతుంది.

''కిమపి కిమపి మందం మంద మాసక్తి
యోగాత్
... ...
అశిథిలపరిరంభ వ్యాపృతైకైక దోష్ణో:
అవిదిత గతయామా రాత్రిరేవ
వ్యరంసీత్''

మెల్లమెల్లగా ఏ వేవో క్రమరహితంగా మాట్లాడుకుంటూ ఒక్కొక్క బాహువు తోనే కౌగలించుకొంటూ వారు సంభా షించుకున్నారు. ఆ ముద్దుముచ్చటల మురిపెంలో వారికి తెలియకుండానే తెల్లవారి పోయింది'' అని కవి అంటాడు. సీతా రాముల గాఢప్రేమకు ఇది నిదర్శనంగా వుండటమేగాక మున్ముందు ఏర్పడ నున్న వియోగంలో వారనుభవించే బాధ ఎట్టిదో వ్యక్తంచేస్తుంది.

ఈ మహాకవి ప్రథమాంకంలోనే తన లక్ష్యానికి అనుగుణంగా అన్నివిషయాలనూ ప్రవేశపెట్టాడు. అష్టావక్రునిద్వారా వసిష్ఠ సందేశాన్ని విన్న రాముడు–

''స్నేహం దయాంచ సౌఖ్యంచ యదివా జానకీ మపి''

లోకారాధనకై స్నేహమును, దయను, తుదకు సీతనైనను విడిచెదను అని తన ప్రజానురంజన ధర్మాన్ని వుగ్గడించ దంలో సీతాపరిత్యాగానికి బీజారోపణం ఇక్కడే జరుగుతుంది. గంగా భాగీరథులను చిత్రంలో దర్శించగనే రాముడు తనవంశ మును రక్షించండి అని వారికి నమస్కరి స్తాడు. రాముని ఆజ్ఞను వారు నెరవేర్చిన సంగతి అంతర్నాటికలో వ్యక్తమౌతుంది.

చిత్రదర్శనంవల్ల ఆశ్రమ ప్రాంతాలను మళ్ళీ చూడవలెనన్న కోరిక సీతకు కలుగుతుంది. ఆమె తన వాంఛను తెలుపు తుంది. గర్భవతియైన సీతకోరిక వెంటనే నెరవేర్చవలెనని వసిష్ఠులవారు ఆదేశం పంపివున్నారు. రాముడు అంగీకరిస్తాడు. 'మీరును నా వెంట రావలసింది' అని సీత అడుగుతుంది. 'కఠిన హృదయురాలా, ఇదీ నాకు చెప్పవలెనా' అని రాముడం టాడు. ఇంతవరకు సీతాపవాదం అతని చెవిలో పడలేదు.

చిత్రదర్శనంవల్ల అలసిపోయిన సీత బాహువును తన కంఠాన వుంచుకుని రాముడు స్పర్శసౌఖ్యాన్ని అనుభవిస్తాడు

''వినిశ్చేతుం శక్యో నసుఖమితివా
దుఃఖ మితివా
ప్రబోధో నిద్రావా,కి ము విష
విసర్పః, కిము మదః?
తవస్పర్శే స్పర్శే మమహి
పరిమూఢేంద్రియగణో
వికార శ్చైతన్యం భ్రమయతి
సముల్మీలయతిచ.''

ఇది సుఖమో, దుఃఖమో, మెలకువయో, నిదురో, విషప్రసారమో, కైపో తెలియడం లేదు. నీవు తాకినంతమాత్రాన నాలో చిత్ర వికార మేర్పడుతున్నది. నా ఇంద్రియము లను భ్రమింపజేస్తున్నది – పెకలింపజేస్తు న్నది'' అని సీతాస్పర్శను రాముడు అభి వర్ణిస్తాడు.

ఈ స్పర్శానుభూతినే ద్వితీయాంకంలో వనస్థలియైన సీతవల్ల మరలా పొంది రాముడు యథాస్థితికి రాగల్గాడు. భారతంలో శకుంతల ''ఈ పుత్రగాత్ర పరిష్వంగ సుఖము దేకొనుము'' అని దుష్యంతుణ్ణి హెచ్చరిస్తుంది. తన బాహువు కలగడగా నిదురిస్తున్న సీతా స్పర్శ

–కొరవ 8 వ పేజీలో

అక్షరతూణీరం

ఒకడు శిల్పులాల్పిచేసి కళపిపిస్తాడు
కవితలోన పేదరూప్పు విలపిస్తాడు
మాటల్లో విషవాలు మంత్రిస్తాడు
మగువ మదిరపొంది రేయి నిద్రిస్తాడు
—నాగభైరవ

GOVERNMENT OF ANDHRA PRADESH
IRRIGATION AND POWER DEPARTMENT
(Irrigation Wing)
Office of the Superintending Engineer, I & PD
Irrigation Circle, Nellore.

AMENDMENT TO
CHIT TENDER NOTICE
No. 7/78-79

The following amendment is issued to the Tender Notice No. 7/78-79.

For	Read
Formation of a new tank across Chiruthagundla vagu near Bedusupalli village in Udayagiri Tq., Nellore District,	Formation of a new Tank near Bedusupalli village in Udayagiri Tq., Nellore District.

The head ofaccount 822 cash Remittances P. W III O. R. The Head of account 882 cash remittances P. W; III O. R.

The other conditions stipulated in the original Tender Notice will remain unaltered:

D. B. DUGGI REDDY,
Suptg. Engr. (I/C) Irrn. Circle, Nellore.

వేరుశనగ-

సాగు విధానం ఇంకా మన రైతులకు అలవడలేదు!

ప్రపంచం మొత్తంలో సాగుచేయబడే వేరుశెనగ విస్తీర్ణంలో 42 శాతం, పంట ఉత్పత్తిలో 38 శాతం మనదేశంలో పండి స్తున్నారు. మనదేశంలో పండించే మొత్తం ప్రాంతంలో 15.4 శాతం మన రాష్ట్రం లోనే ఉంది. వేరుశెనగలో సాధారణంగా 46 శాతం నూనె, 25 శాతం మాంసకృత్తు లున్నాయి. మనజిల్లాలో వర్షాధార పు పంటగా షుమారు 80 వేల ఎకరాలలో, నీటివసరుల క్రింద షుమారు 20 వేల ఎక రాలలో వేరుశెనగ పండిస్తున్నారు. మన జిల్లాలో ఈ పంట ఉత్పత్తి 18,000 టన్నులు. జిల్లా సగటు దిగుబడి హెక్టా రుకు 872 కిలోలు.

మనజిల్లాలో వర్షాధారపు పంటగా టిగ (అల్లుకలం) రకం టి యం. వి 3 రైతుల ఆదరణ పొంది వుంది. రెండవ పంట కాలంలో నీటివసరుల క్రింద గుత్తి రకం (టి. యం. వి. 2) సాగులో వుంది. విత్తనాన్ని శుద్ధిచేయుట ముఖ్యం. దీన్ని మన జిల్లా రైతులు ఇంకా సరిగా గుర్తించ లేదు. విత్తనం పెట్టే ఒకరోజు ముందుగా, వేరుశెనగ 100 కేజీల విత్తనాలను 300 గ్రాముల కాప్టాను, లేదా థైరైడ్‌తో శుద్ధి చేయాలి. దీనివల్ల విత్తనాల ద్వారా వాపించే 'టిక్కా' వగైరా తెగుళ్ళను నివారించుకొనవచ్చు. వేరుశెనగ పంటకు భాస్వరపు ఎరువు చాలాముఖ్యం. వర్షాధా రపు పంటకు హెక్టారుకు 10 కిలోల నత్ర జని 30 కిలోల భాస్వరం వాడాలి. నీటిక తడులిచ్చే పంటకు (రబీకి) హెక్టారుకు 15 కిలోల నత్రజని, 30 కిలోల భాస్వరం 45 కిలోల పొటాష్ ఇవ్వాలి సూక్ష్మపదా ర్థాలకుగాను, కొందరు లాభదాయకంగా బోరాన్, జింక్, మాంగనీస్, మాలిబ్డినా లనుకూడా వాడుతున్నారు. మనజిల్లాలో కలుపు నివారణకు కొందరు లాసో అనే రసాయనాన్ని 7 5 లీటర్ల రసాయనం 100 గ్యాలన్ల నీటిలో కలిపి విత్తిన మూడురోజు లలో చల్లుటవల్ల కలుపు నివారణ సంతృప్తి కరంగా వున్నట్లు తెలుస్తూంది.

దాదాపు ఒక డజను పురుగులు ఈ పంటను ఆశిస్తుంది. ముఖ్యమైనవి–ఆకు ముడత, ఎర్రగొంగళి, పేను, దీపపు పురుగుల్లు, వేరుపురుగులు.

ఎర్రగొంగళి పురుగు

ఈ పురుగు అనేకరకాల పైర్లమీద ఆశి స్తుంది. ఆడపురుగులు ఆకుల అడుగు భాగంలో వసుపు వర్ణంతో దాయతోకూడిన తెల్లని గ్రుడ్లను వేలసంఖ్యలో పెడతాయి మూడు నాలుగు రోజుల్లో ఈ గ్రుడ్లు పొదిగి, వాటినుండి వచ్చే చిన్న పురుగులు ఆకుపై పొరలను తినివేస్తాయి. ఎదిగిన తర్వాత ఆకులను విస్తారంగా తింటుంది. గొంగళిపురుగులు షుమారు మూడువారా లుంటుంది తర్వాత భూమిలోపల నిద్రా వస్థలో వుంటుంది. పైరు లేతదశలో ఈ పురుగు ఆశిస్తే విత్తనం మళ్ళీ వేయవలసి వుంటుంది; గొంగళిపురుగు దశలో నివా రణ కష్టం.

లైట్ ట్రాపులు ఉపయోగించి పురుగు లనాభాను తగ్గించవచ్చును (పొలాలవద్ద దీపం పెట్టుటవల్ల దీపపుకాంతికి పురుగులు ఆకర్షింపబడతాయి) రాత్రిపూట ప్రతి 4 లేక

> **శ్రీ పి. బాలసుబ్రహ్మణ్యం**
> వ్యవసాయశాఖ డెప్యూటీ డైరెక్టరు

5 ఎకరాలకొకచోట మంట కాల్చులు (చెత్త చెదారాన్ని తగులబెట్టుట) పెట్టడం వల్లకూడా పురుగులు ఆకర్షింపబడవచ్చు. ప్రారంభదశలో బి. హెచ్. సి. 10% దస్తుచేసి నివారణ పొందవచ్చు. పెంకు కలు పుట్టిన తర్వాత మలాన్ 100% ఎక రానికి 150 మి. లి. 200 లీటర్ల నీటిలో కలిపి పిచుకారి చేసి నివారణ పొందవచ్చు ఎండోసల్ఫాను 35% 500 మి. లి. గాని, ఎకలాడ్సు 300 మి. లి. గాని వాడి కూడా నివారణ పొందవచ్చు.


ఈ పురుగు సాధారణంగా రబీ పంటలో కనబడుతుంది.

వేరుపురుగులు

పూర్తిగా ఎదిగిన పురుగులు తెల్లగా వుంటాయి. ఇవి భూమిలో లోతుకుపోయి 15, 20 రోజులు నిద్రావస్థలో ఉంటాయి. తర్వాత పెద్దపురుగు, తొలకరిజల్లులు పడే వరకు భూమిలోనే వుండిపోతుంది. ఈ పురుగు పిల్లలు (గ్రబ్స్) వేళ్ళను కొరికి తింటాయి. అందువల్ల పైరులు ఎండి పోతాయి. నివారణకు విత్తనం వేయక ముందు నేలలో లిండేన్ 0.65% పొడి 25 కిలోలు కలపాలి; లేక ఫోరేట్ 10% పొడి

–కొరవ 8 వ పేజీలో

FREE!
V.I.P.
Suitcase
(worth Rs. 315)
with
Kelvinator
REFRIGERATOR
(286. 165 or 135 lit.)
and FREE V.I.P. Vanity Case with 90 lit.
RUSHI LIMITED-PERIOD OFFER!
Contact:
CALGAS Reddy & Reddy
TRUNK ROAD Phone: 666 NELLORE



సూళ్లూరుపేటవద్ద గిరిజనుల పొలాలమీద హరిజనుల దాడి!

గిరిజనులమీద హరిజనులదాడి ఇది! తన నీడతో తననన్నే పొడుచుకొన్నట్లున్న ఈ సంఘటన ఎక్కడోకాదు, మన సూళ్లూరుపేట తాలూకాలోనే జరిగింది.

సూళ్లూరుపేట తాలూకా తనియాలి గ్రామంలో పాత కలెక్టరు శ్రీ సి. అర్జునరావు ఒక గిరిజనకాలనీ ఏర్పాటుచేశారు. రెండేళ్ళక్రితం వరదల్లో నిరాశ్రయులైన గిరిజనులకు ఏర్పరచిన కాలనీ అది. వారికి ఇళ్ళతోపాటు కొంతపొలంకూడా ఇచ్చారు. దానితోపాటు ఋణాలిచ్చి, పైవులకూడా అమర్చారు. అప్పట్లో సోషల్‌వెల్ఫేర్ డైరెక్టరుగా ఉన్న శ్రీ ఎస్. ఆర్. శంకరన్ ఈ కాలనీని ప్రారంభించారు. తర్వాత ఆ కాలనీ వాసులకు వివిధ సహాయక పథకాల క్రింద ఎనుములు, ఎద్దులు, గొర్రెలు యిచ్చారు.

మొత్తానికి ఆ గిరిజనులు తమకాళ్ళమీద తాము నిలబడి స్వతంత్రజీవనం గడపుకొనగల్గేట్లు చేసింది ప్రభుత్వం. వారు కూడా ప్రభుత్వం ఇచ్చిన సాయాన్ని సద్వినియోగం చేసుకొని, పొలాలు సాగు చేసుకొని, తృణమోపణమో పొందగల్గుతున్నారు; తామూ మనుష్యులమేనన్నట్లు బ్రతకగల్గుతున్నారు.

ఈ సంవత్సరం గిరిజనులు తమ భూముల్లో వరి, మిరప వగైరా వేశారు. షుమారు 30 ఎకరాల్లో పంట పండిస్తున్నారు. ఆ పచ్చని పొలాలమీద కన్నుపడ్డదోయేమో, మొన్న 9, 10 తేదీల్లో ఆ పొలాలమీద కొందరు హరిజనులు దాడి చేశారట. దాదాపు 300 మంది కత్తులు బరిసెలు గొడ్డళ్ళ వగైరాలతో, 500 పశువుల్ని తోలుకొనిపోయి, ఆ పొలాలమీద పడ్డారట. గిరిజనులను బెదిరించి హడలు గొట్టి వెళ్ళగొట్టారట. పైరు, మిరపచెట్లను పశువులు మొద్దంగా మేసేశాయి. హరిజనులు దగ్గరుండి మేపించారట— వాళ్ళకెట్లా మనసొప్పిందో! నిండుపొలాన్ని మానభంగంగా చేసేట్టుంది- ఆ పొలాల్ని ధ్వంసంచేయడం!

ఈ దాడి హరిజనులు జరిపిందే అయినా, దీని వెనుకవున్నది 'ఉన్నత కులా'లైన భూస్వాములట. వారు హరిజనులను పావులుగా వాడుకొన్నట్లున్నారు. వారి ప్రలోభానికి లొంగి తమ వర్గానికి చెందిన వారికే అన్యాయం చేశారు హరిజనులు. ఇది ఆత్మహత్యాసదృశం!

మారుతున్న దేశకాల పరిస్థితుల్ని గమనించలేకున్నారు భూస్వాములు! గిరిజనులు ఒకప్పుడు తమ చెప్పుచేతల్లో నలిగిపోయిన వారినవలె కావచ్చు; కానీ నేడు వారికి ఒక వ్యక్తిత్వాన్ని, స్వతంత్రజీవనాన్ని కల్పించి, వారి బ్రతుకులకుకూడా అర్థం ప్రయోజనం కల్గించింది ప్రభుత్వం. ఇది అనివార్యమైన మార్పు. దాన్ని సహించనివాళ్ళ ఇట్లాంటి దుర్మార్గాలకు, దౌర్జన్యాలకు దిగుతారు. వారికి వర్గశత్రువులు తోడవుతుంటారు. వీరిపట్ల ప్రభుత్వం నిర్దాక్షిణ్యంగావుండకపోతే, తాను చేస్తున్నకృషి అంతా బూడిదలో పోసిన పన్నీరవుతుంది.

జిల్లా వార్తలు

అనుమసముద్రంపేట మంచినీటి పథకం ఏమైంది?

ఆత్మకూరు తాలూకా అనుమసముద్రంపేట మంచినీటి పథకానికి అక్టోబరు 11వతేది రెవిన్యూమంత్రి శ్రీ జనార్దనరెడ్డి పునాదిరాయి వేశారు. ఆ పథకానికి 4½ లక్షలు ఖర్చవుతుందని; మార్చి ఆఖరునాటికి పూర్తికాగలదని అప్పట్లో అన్నారు.

తీరా ఇప్పుడు విచారిస్తే అసలా పథకమే మంజూరు కాలేదని అంటున్నారు. మంచినీటి పథకాలు మంజూరైన గ్రామాల జాబితాలో అనంతసాగరం వుందట కానీ, అనుమసముద్రంపేట లేదట. శాసనసభ్యుడు డాక్టర్ బి. సుందరరామరెడ్డి నడిగితే కూడా అదే చెప్పి, హైదరాబాదు వెళ్ళి కనుక్కోవాలన్నాడు. అంటే అంతా కొత్త వెతుక్కోవల్సిన, మొదలెత్తుకోవల్సిన పరిస్థితి అన్నమాట.

ఈ పొరబాటు ఎట్లా జరిగిందో అర్థంకావటంలేదు. అనంతసాగరంకు బదులు అనుమసముద్రంపేట అని పేర్లలో పొరబాటు పడ్డదో యేమో! ఏమైనా వెంటనే అనుమసముద్రంపేటకు మంచినీటి పథకం మంజూరు చేయించి, వేసిన పునాదిరాయికి సార్థకత చేకూర్చాలని కోరుతున్నాము. అనుమసముద్రంపేటకిచ్చామనకదా అని అనంతసాగరం పథకాన్ని ముగించకుండా, దాన్ని వెంటనే జరిపించాలి.

రెండు నెలల నుండి మూతబడిన స్కూలు

ఇందుకూరుపేట సమితిలోని బ్రహ్మదేవం అప్పర్‌ప్రయిమరీస్కూలు, భవనం లేక, రెండు నెలలనుండి మూతబడివుంది. సంవత్సరం క్రితం శిథిలమై ఉన్న భవనం కూలిపోయిందట. అప్పటినుండి అక్కడే వున్న చింతచెట్టు నీడన స్కూలు జరుగు

—కొరవ 11వ పేజీలో

పరమఛండాలంగా ఉన్న కావలి మునిసిపల్ మార్కెట్టు!

కావలి విలేఖరి

కావలి టౌను మధ్యలోవుండే మునిసిపల్ మార్కెటుచూస్తే, అది కూరగాయల మార్కెట్టో, వరాహాల విహార ప్రదేశమో అర్థంకాదు. అందులో పందులు స్వేచ్ఛగా తిరగడంవరకే అయితే ఫర్వాలేదు; అప్పుడప్పుడు అవి కూరగాయలమీద దాడి చెయ్యడంకూడా జరుగుతుంటుంది. పందులే కాదు, దొడ్డిపట్టి వారి ఆవులుకూడా షికారుగా మార్కెటుకువచ్చి కాటాకూరగాయలు దబిదూబి వెళ్తుంటాయి.

మార్కెటు చుట్టుతట్టు పందులు, పశువుల మూత్రపురీషాలతో నిండి వాసనలు విరజిమ్ముతుంటుంది. అక్కడే మరికొన్ని గుంటలు అపరిశుభ్రతకు పుట్టినిల్లుగా ఉప్పరిసిన గోడలతో రేపోమాపో కూలడానికి సిద్ధంగావున్న మరుగుదొడ్లుకూడా అక్కడే వ్యక్తమౌతాయి. నాలుగు దినుకులు రాలితే చూడాలి దాని భోగాతం! మోకాటిలోతు బురద, దానిమీద జమ్మంటూ ఈగలు, దోమలు. మార్కెట్లోకి ప్రవేశించే మార్గమంతా అడుసూ బురదే!

ఈ మార్కెటు ముప్పయి నలభయ్యేళ్ళక్రితం ఏ పంచాయితీ హయాంలోనో రేకులతో, తడికలతో కట్టింది. అందువల్ల సూర్యచంద్రాదులు ఇందులోనే కాపురం చేస్తుంటారు. మార్కెటు ప్రదేశాలు సిమెంటు చేయకపోవడంవల్ల వర్షాకాలంలో ఆ బురదలో నీళ్ళ మడుగుల్లో కూరగాయల కుప్పలు తేలియాడుతుంటాయి. పల్లెల నుండి కూరగాయలు అమ్ముకోడానికివచ్చే స్త్రీలు, పాపం ఆ ఎండలో, వానలో, బురదలో మురికిలో కూర్చొని అమ్ముకోవాల్సిందే. తలదాచుకోడానికి చిన్న షెల్టరైనా లేదు; కూర్చోడానికి ఎత్తైన స్థలంకూడా దొరకదు. ఏమీలేకపోయినా మార్కెటుకు వచ్చిన పాపానికి కాంట్రాక్టరుకు మాత్రం తప్పనిసరిగా సుంకం చెల్లించక తప్పదు.

పైగా ఇదొక గుత్త వ్యాపారమైపోయింది. దాదాపు ముప్ఫయ్యేళ్ళగా ముగ్గురు వ్యాపారులు కంట్రాక్టుదారుల నుండి గుత్తకు తీసుకొని వ్యాపారం సాగిస్తున్నారు. మరెక్కడా ఉండదిట్లాంటి మొనాపలీ. వారుపెట్టింది ధర, చెప్పింది వేదం. ఒక్కొక్కసారి వాళ్ళ మాటలు కూడా మహాదురుసుగావుంటాయి. కుళ్ళిన, పుచ్చిన కూరగాయలు కుప్పలుగాపోసి, సగంరేటుకు బీదాళ్ళకి అమ్ముతుంటారు. కౌన్సిలర్స్ పెద్దలు త్రిమూర్తులవలె ముగ్గురున్నా ఇటువంటి విషయాలు పట్టించుకోరు.

—కొరవ 11వ పేజీలో

ప్రథమ ఆలిండియా ఇంటర్ కరాటె పోటి

సౌత్ ఇండియా సెల్ఫ్ డిఫెన్సు స్కూల్ ఆఫ్ ఇండియన్ కరాటె వారిచే

17-12-78 ఆదివారం సాయంత్రం 8-00 గంటలకు నెల్లూరు టవున్ హాలులో జరుగును. పోటీలో బెంగుళూరు, సిలోన్, కేరళ, మంగుళూరు, మద్రాసు, హైదరాబాదునుండి మా అసోసియేషను బ్రాంచి విద్యార్థులు పాల్గొందురు. పై కార్యక్రమమునకు సెన్‌శాయ్ హొసెన్ టిక్ (బ్లాక్‌బెల్ట్) గారు రెఫరీ, తదుపరి నేషనల్ జూడోగోల్డ్ మెడలిస్టు, శ్రీ B. M. నరసింహన్ గారిచే గొప్ప కరాటె ప్రదర్శనముకూడా జరుగును.

ఇట్లు,
సౌత్ ఇండియా సెల్ఫ్ డిఫెన్స్ స్కూల్ ఆఫ్ ఇండియన్ కరాటె

రేట్లు: రు. 50, 25, 10, 5.

టిక్కెట్లు లభించు స్థలము: ఫోన్ నెం. 294
పూర్ణలాడ్జి, థియేటర్ మాధవ ఎదురుగా, ఆర్. ఆర్. స్ట్రీట్, నెల్లూరు 1.
ప్రదర్శన రోజు మ. 8 గంటలనుండి నెల్లూరు టౌనుహాలువద్దకూడా టిక్కెట్లు అమ్మబడును.

అధికోత్పత్తికి ప్రధానం సస్యరక్షణ

మన నెల్లూరులో తయారుచేయబడుచున్న

అన్నపూర్ణా ఇన్‌సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్‌వారి

ANNAPOORNA INSECTICIDES INDUSTRIES NELLORE-4

లయన్ బ్రాండ్

బి. హెచ్. సి. 10%

వరి పైర్లకువచ్చు తెగుళ్ళు, పైర్లను నాశనంచేసే క్రిములనుండి పైర్లను కాపాడుకోండి; అధిక దిగుబడులను పొందండి.

— అన్ని ఎరువుల అంగళ్ళలోను దొరకును —

అన్నపూర్ణా ఇన్సెక్టిసైడ్స్ ఇండస్ట్రీస్

ఇండస్ట్రియల్ ఎస్టేట్ - నెల్లూరు-524 004.

PHONE : 1539

నెల్లూరు చుట్టుపట్ల
విలేఖర్ల కలం

నిప్పు చల్లారింది- సమ్మె పరిష్కారమైంది!

నిప్పు చల్లారింది. చల్లారింది నిప్పు లేపిన వారు నీరుగారిపోయారు. అంతా తగలబడిపోతుందనుకున్న ఆశించినవారు పాతాళం చేశారు.

విద్యానగర్ కాలేజిలో 30 తేది ప్రారంభమై, మర్నాటికి తీవ్రంగా అరాచకంగా తయారై, మూతోరోజుకు జిల్లాలోని అన్ని కాలేజీలకు వ్యాపించిన విద్యార్థుల ఆందోళన 10 తేది నాటికి క్రాంత శాంతించింది. ఆరోజు జిల్లా కలెక్టరు శ్రీ బి. గోపాలరావు విద్యార్థి ప్రతినిధులను పిలిపించి చర్చించి, సమ్మె విరమణ రీట్లు చేశారు. వారడుగుతున్న కేసులన్నీ ఉపసంహరింపజేస్తానని మాట ఇచ్చారు; విద్యార్థులు 12 తేది నుంచి కాలేజీలకు హాజరయ్యేందుకు అంగీకరించారు.

ఒక్క విద్యానగర్ కాలేజీ తప్ప, జిల్లాలోని మిగతా కాలేజీలన్నీ 12 తేది తెరిచారు; విద్యార్థులు ప్రశాంతంగా కాలేజీలకు వెళ్లారు.

మర్నాడు - 13 తేది - విద్యార్థి ప్రతినిధులు, విద్యానగర్ కాలేజి యాజమాన్యం తల్లిదండ్రుల ప్రతినిధులతో కలెక్టరు చర్చలు జరిపారు. కలిసి అందరూ కూర్చొని చర్చించుకుంటే తెగని సమస్యలేమీ కావు గదా? ఆచర్చలవల్ల అంతా సామరస్యంగా పరిష్కారమైపోయింది. 18 తేది నుంచి కాలేజీకి హాజరు కావడానికి విద్యార్థులు ఒప్పుకున్నారు.

కలెక్టరు చర్చలవల్ల కుదిరిన ఒప్పందం ప్రకారం కాలేజి ఫీజులు రు 3 లు తగ్గాయి. విద్యానగర్ కాలేజీలో ఇంటర్‌కు టరమ్ ఫీజు రు 68 ఉండి; రు 65 లయింది. డిగ్రీ తరగతుల టరమ్‌ఫీజు రు 78 ఉండి; రు 75 లకు తగ్గిందాను.

హాస్టల్లో 'ఎ' రకం గదులకు నెలకు రు 18, బి రకం గదులకు రు 15 లు బాడుగ వసూలు చేస్తున్నారు. అందులోనే కరెంటు, వాటర్ చార్జీలు, సిబ్బంది జీతాలు వగైరా ఖర్చులన్నీ ఉండేవి. ఇప్పుడు నెలకు రు 4-50 బాడుగ మాత్రం వసూలు చేస్తారు. మిగతా ఖర్చులు విద్యార్థులందరూ డివైడింగ్ పద్ధతిలో పంచుకోవాలి. అంటే మొత్తం బాడుగ ఇప్పటికంటే తగ్గనూవచ్చు, ఎక్కువూవచ్చు.

కాలేజికి ఒక డిస్పెన్సరీ ఏర్పాటు చేయాలనీ, దానికొక పార్ట్‌టైం మెడికలాఫీసర్ను నియమించాలనీ; అందుకయ్యే ఖర్చు విద్యార్థులు, మేనేజ్‌మెంటు కలసి భరించుకోవాలనీ; లైబ్రరీ, స్పోర్ట్సు, మెస్ వగైరాలకు విద్యార్థి సంఘాలను నియమించాలని కూడా నిర్ణయించారు.

విద్యార్థులమీదవున్న కేసులను ఉపసంహరింపజేయడానికి కలెక్టరు సిఫారసు చేస్తానన్నారు.

చూడండి ఎంతసులువుగా, ఎంత ప్రశాంతంగా, ఎంత సామరస్యంతో పరిష్కారమైపోయిందో! విద్యార్థుల సమస్యలెప్పుడూ ఇట్లా చర్చలద్వారా పరిష్కారం కావాల్సిందేగానీ, తగలబెట్టడం రాళ్లు రువ్వటంతో, లాఠీచార్జీలు టియర్‌గ్యాసులతో పరిష్కారంకావు.

మొత్తంమీద అంతా ప్రశాంతంగా ముగిసింది. సంతోషం.

ఒక్కరోజులో పరిస్థితిని అదుపుకు తెచ్చిన ఎస్. పి. రాములుగారిని ప్రత్యేకంగా; చొరవతో సామరస్యంగా పరిష్కరించిన కలెక్టరు గోపాలరావుగార్ని మిక్కిలిగా అభినందిస్తున్నాము.

నిప్పోసమ్మె ముడిపడింది!

రేపోమాపో పరిష్కారమైపోతుందనుకున్న నిప్పోసమ్మె మళ్ళీ ముడిపడింది. ఉద్యోగుల కోర్కెలన్నీ సామరస్యంగానే పరిష్కారమయ్యాయి. డిస్మిస్ అయిన ముగ్గురు ఉద్యోగుల్ని తిరిగి పనిలోకి తీసుకోవాలన్న కోర్కెను ఉద్యోగుల సంఘం వదులుకోవడమేగాక, వారికి ఎంత పరిహారం చెల్లించాలన్నది ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ పి ఓబులురెడ్డికే వదిలేసిందట.

ఐతే చిక్కెక్కడ వచ్చిందంటే - 1979 మార్చి 31 తేది నుంచి జీతాలు ఎంత పెంచాలి అనే సమస్య ఒకటుంది. ఆ పెంపుదలతోపాటు, ఇంతకాలం సమ్మెలు గిమ్మెలు ఉండకూడదనికూడా అప్పుడే నిర్ణయించాల్సివుంది. ఈ రెండు నిర్ణయాలు మధ్యవర్తులకువదలాలని ఉద్యోగులసంఘం అంటుంది. జీతాలెంత యివ్వాలన్నది మధ్యవర్తులు నిర్ణయించినా, సమ్మెలుమాత్రం మూడేళ్ళదాకా వుండకూడదని మేనేజ్‌మెంటు పట్టుబడ్తాందట. అక్కడ ముడిపడింది. ఏమౌతుందో చూడాలి!

బిట్రగుంట వద్ద దారి దోపిడి

మేదరమెట్ల సత్యం అనే ఒంగోలీయుడు 9 తేది రాత్రి కార్లో సకుటుంబంగా తిరుపతి వెళ్తుంటే, 11 గంటలప్పుడు కప్పరాళ్ళ తిప్పకు దక్షిణంగా చెక్‌పోస్టు సమీపాన సాయుధులైన కొందరు కారుమీదపడి దోచుకున్నారు. కారుకు ఏదో రిపేరు వచ్చి ఆగివుండిందట. దుండగులు దౌర్జన్యంగా వచ్చి కత్తులు చూపి బెదిరించి రెండు ఉంగరాలు, 4 బంగారు గాజులు బంగారు నగలు, చేతి గడియారం, రు 179 లు రొక్కం దోచుకొన్నారు. మొత్తం 4, 5 వేలదాకా పోయివుంటుంది.

ఇది జరుగుతుంటే, ఆ యాత్రికులకు సంబంధించిన మరొక కారు వెనకన్నే వచ్చి ఆగిందట. అందులోని వార్ని కూడా దొంగలు కొట్టారట. ఇంతలో లారీల సందడి కావడంతో కాలి! బుద్ధిచెప్పారట.

ఈ దొంగలముఠాలో దాదాపు 28 మంది వున్నారట. వాళ్ళు స్టూవర్టుపురం వాసులని పోలీసు అనుమానం. అందరూ 20-25 ఏళ్ళ వయస్సు వారట. కప్పరాళ్ళ తిప్పకు రెండుమైళ్ళలో ఉదయగిరిలో గంగమ్మ మెట్ట అనే ప్రాంతంలో రెండు దినాలు బస చేశారట. పోయిన నెలలో కావలిలో నగలు దొంగలించిన ముఠా కూడా ఇదే అయివుంటుందని అనుమానిస్తున్నారు.

ఇందులో ఒక తమాషా - దోపిడి జరుగుతుంటే చెక్‌పోస్టు ఉద్యోగులు వల్ల జక్కండా చూస్తుండిపోయారట. లారీల వాళ్లకు అది తెలిసి, ఆ ఉద్యోగులను నాలుగు ఉతకడమేగాక, చెక్‌పోస్టుకు నిప్పంటించారట!

వైస్‌ఛాన్సిలర్

రాజేంద్రనగర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ జె రఘోత్తమరెడ్డి 13 తేది చింతలదేవి ఫారం చూడకాని ఇక్కడికి వచ్చారు. ఇక్కడ రైస్ రిసెర్చ్‌స్టేషన్ చూదారు.

తర్వాత పత్రికలవాళ్ళతో మాట్లాడుతూ జిల్లాని నిమ్మతోటల పెంపకందార్లు ఉదారంగా విరాళమిస్తే, గూడూరులో నిమ్మకాయల పరిశోధనా కేంద్రాన్ని స్థాపించగలమన్నారు. అగ్రికల్చరల్ పాలిటెక్నిక్‌లు నెలకొల్పే ప్రశ్నే లేదు; రాష్ట్రంలో రెండోమూడో కృషి విజ్ఞాన కేంద్రాలను స్థాపించబోతున్నామని అన్నారు.

నిమ్మతోటల ఆసాములు, వ్యాపారులు ధనవంతులు బాగానేవున్నవారు. విరివిగా విరాళాలిచ్చి, నిమ్మ పరిశోధనా కేంద్రాన్ని స్థాపించేందుకు సహకరిస్తే, అది జిల్లాలో నిమ్మపంట అభివృద్ధికెంతగానో తోడ్పడుతుంది.

యాదవమహాసభలు

ఆం. ప్ర. యాదవమహాసభలు 10, 11 తేదుల్లో కొవ్వూర్లో జరిగాయి. రాష్ట్రంలో పలుతావుల్నుంచి హెచ్చుతక్కువ వెయ్యిమంది ప్రతినిధులు వచ్చారు. శాసనమండలి చీఫ్‌విప్ శ్రీ ఎ. చక్రపాణి సభను అధ్యక్షించారు.

తమిళనాడు కార్మికమంత్రి శ్రీ రామనానందం, ఉత్తరాది పార్లమెంటు సభ్యులు రామగోపాల్ సింగ్ యాదవ్, శరద్ యాదవ్; తమిళనాడు, కర్ణాటక యాదవ సంఘాధ్యక్షులు శ్రీనాగేంద్రన్, శ్రీ రామదాస్ తదితరులు సభలకు హాజరయ్యారు. ప్రతి జిల్లాలోనూ యాదవ హాస్టల్లు తెరవాలని, రిజర్వుడు ఉద్యోగాల్లో 10 శాతం కులాల క్రింద ప్రత్యేకించాలని తీర్మానాలు చేశారు.

ఇంకా బాగానే వుంది కానీ, శ్రీకృష్ణుడు మావాడు, భగవద్గీత మాది అని ముద్రవేస్తుంటే నవ్వు వచ్చింది.

వేమన జయంతి

వేమన జయంతి 17 తేది టౌన్‌హాలు రీడింగ్ రూములో జరుగుతుంది. మద్రాసు విశ్వవిద్యాలయం ఆంధ్ర శాఖాధ్యక్షులు, వేమన మీద పరిశోధనచేసి డాక్టరేట్ పొందిన ఆచార్యుడు శ్రీ గంధం అప్పారావు ఉపన్యసిస్తారు.

కావలి బెదిరింపుజాబులు

కావలిలో కొంతమంది ధనికులకు ఆకాశరామన్న జాబులు వచ్చాయట. ఫలానా రోజున, ఫలానా చోటుకు ఇంత

- 7వ పేజీలో



శాసనసభ స్థానాలకు వర్తించే నిబంధన
పార్లమెంటు సీటుకుకూడా వర్తించేట్లుంటే
రిజర్వుడు కాదు - జనాభా ప్రాతిపదికమీదైతే

★

నెల్లూరు జి.ప. రిజర్వుడు అవుతుంది

కావలి, పూరు సమితులు రిజర్వుడు కావాలి

రాష్ట్రంలో ఏ జిల్లాపరిషత్తు అధ్యక్ష స్థానాన్ని రిజర్వు చేయరాదు. ఒక రిజర్వుడు సీట్లో వేరొక రిజర్వుడు సీటును మార్పిడి



ఇల్లు అమ్మబడును

నెల్లూరు వడిబొడ్డున అన్నిసౌకర్యము లతో 50 అంకణముల స్థలంలో 19½ అంకణముల కట్టుబడిగల మిద్దె యిల్లు కర్నాలవారి వీధిలో 17/224 ఇల్లు అమ్మబడును. వివరములకు అదే ఇంట్లో పి. అక్కిరెడ్డిగారిని సంప్రదించండి.

నెల్లూరు అఫిషియల్ రిసీవరు ఆఫీసులో

కావలి సబ్‌కోర్టు నెం. ఐ. పి. 14/72 మందాడి మాలకొండారెడ్డి తండ్రి రామన రెడ్డి, కలిదపాడు ...ఇన్‌సాల్వెంటు

పైనెంబరు ఐ. పి. లో ఇన్‌సాల్వెంటుకు ఉదయగిరి తాలూకా కలిదపాడు గ్రామములోవుండుచున్న భూములను ఈ ఆఫీసులో 28-12-78 తేది పగలు 2 గంటలకు బహిరంగ యాలము జరుపబడును. ఆస్తిషెడ్యూలు యిస్తిహారు ఈ ఆఫీసు పనివేళలలో చూచుకొనవచ్చును.

షరా: బిడ్డుమాను ఎల్. యం. బి. వాళ్ళకు వుండుకొన్న అడుమానము రూ. 2500 లకు లోబడి.

—డి. దలపతిరావు, అఫిషియల్ రిసీవరు

నెల్లూరు సబ్‌జడ్జిగారి కోర్టులో

E. P. 60/76 O. S. 18/73

పెంచల సాలమ్మ -వాది,
ఎన్. ప్రభాకరరెడ్డి -ప్రతివాది.

ఈ క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని నెల్లూరు సబ్‌కోర్టువద్ద 18-12-78 తేదిన బహిరంగ యాలము వేయబడును.

నెల్లూరుతాలూకా కొరటూరు గ్రామంలో ప్రతివాదికి హక్కుఅనుభవంగల భూముల వివరములు.

సర్వేనెంబరు.	యకరములుసెంట్లు.
347	2 — 09
348	2 — 34
354	0 — 35
350	1 — 00
261 ఎ., 262 ఎ.	1 — 81
363	2 — 15
355	3 — 34
	15-18 లో 8-18

డిక్రీవాల్యుకు విలువ రు. 45000-00. అమాయివిలువ రు. 49125-00.

షరా: సదరు స్థిరాస్తి మీద ఎలాంటి పరాధీనములుగాని ఖర్చులుగాని లేవు. సదరు ఆస్తిని ఫ్రీ ఎన్‌కంబ్రెన్స్ యేలం వేయబడును.

—యం. మల్లికార్జునరావు, వాదివకీలు.

శివారెడ్డి పద్యాలు

ఉత్తరరామ చరిత్ర

ఉత్తరరామచరిత్రము
క్రొత్తదిగ దాంధ్రీకరించుచు, కొత్తశైలి
మొత్తము రంగాచార్యులు
వత్తమాసిగాడు సరస పూసేదారు.

పేడు ముదిరేదాద్ది పెరగాలెనన్నావు
మమత లవ్య అలువుగలమధ్య!
రోత పోనుపోను రోయించు అదాంి!
సద్దిక్కంచు విప్పి చాటవిప్పి.

వయసు వెళ్ళినాక, వార్ధక్యమొచ్చాక,
నెత్తికాయకాస్త నెరిసినాక
అన్ని పుడిగినాక అకాస్తబొయ్యాక
కట్టిబోదుంక్తి కదురక్తి.

రామయ్యా! నీలో మహి
మేమున్నదో తెలియరాదు, యెక్కడబట్నా
నీమాటలె, నీపాటలె
నీముచ్చటె, ప్రొద్దుపోక నీకేచెల్లా!

కథలువ్రాసి నీపై కవిబ్రహ్మ వాల్మీకి
దాటరించె, వరకథాత్రి నీకు
అర్ఘ్యపాద్యమిచ్చి అతి పునీతంబాయె
గదర, రామ! నీదుకథలు సుధలు.

రామచంద్రమూర్తి రాజ్యమేలినదోటు,
మాన్యచరిత సీత మనినదోటు!
అదదాకబొయ్యి అన్ని జూసొచ్చావు
దావునావు. డాక్టరు గోపలయ్య,

ఆ యయోధ్య యూళ్లో, ఆబోటు రామన్న
మిద్దె మేడలేన్లా, శుద్ధచరిత
కన్నతల్లి బుల్లి చిన్న సీతమ్మేట్లా
చూచుభాగ్యమీడు నోచుకోల!

పాలిటిక్సు

పాలిటిక్సుగొడవ పట్టించుకోవంచు
వార్త పత్రికల్లో వ్రాసినావు
నిన్న మొన్న గూడ, నిజమేన యీమాట?
చెప్పు, వోశిరెడ్డి శేషురెడ్డి!

నిజముకెప్తె తగని గ్నూతమబ్బాయి!
కురవాడనీవు, క్రొత్తనీవు
యీడిమోక సీకి, యిటుపార అటుపార
వెయ్యపోకె లెక్క వెవతు యినడు!

తవ్వుతుంత నిజము చెప్పాలెననివుంది
వాటుపురమ్ము తవిత్తినా కుగూడ,
వల్లెటూరుమాడి పట్టాతగొడతారు
నిజముతెపితె, వుంచె నిఖిచింద!

కలవరమాయె మదిలో

ఎవరిగేయము వ్రాసిన
కవివానికి వేనవేలు కైమోడ్పులు, యీ
యువలోకానికి ద్రాక్ష
నవమిడిరా కాదు పాతసారాయిదిరా

ఎందుకొ ఆపాటంటే
మందబుద్ధికవికి మనసు మారిపోయింది!
ముందటికోటాలు, యౌవన
మంద లికేష్టాలుతిరిగి ఆశ్మగలచెదిగా

విస్సి రామయ్య

పిల్లలు ఏదో పాపము
అల్లరిచేస్తారు యెప్పుడంతేవాళ్ళు,
కళ్ళెర్రజేసి లాటీ
పుల్లకు సెంటేకా, ఎస్సి! పుణ్యమునీకూ!

యీడివాల్లో యెంతొయిబ్బంది పోలీసు
కొల్వు, వాకగూడ కొంత తెలుసు,
వోర్పుకోడు చూస్తు పూరుకుండాలంటె
కాకిబ్బు, కాని కలిలైదెబ్బ.

ఇందిరా గాంధి

ఎవరికన్న గాంది ఏంతప్పు చేసింది?
అతమానిపైన అగడమ్ము
తగదు, ఇంతకంటె తప్పు వేరేలేదు
తెగినదాక లాక్కు తెడ్డునాక్కు!

భవభూతి

(4వపేజి తరువాయి)

సుఖాన్ని అనుభవిస్తూ రాముడంటాడు.

"ఇయంగేహేలక్ష్మీః ఇయ
మమృత వర్తిర్నయన యోః
అసావస్యాః స్పర్శో వపుషి
బహాళశ్చందన రసః"

ఈమె నా గృహలక్ష్మి. ఈమె నా కన్నులకు అమృతపు వత్తి. ఈమె దేహస్పర్శ నా శరీరానికి మంచి గందపు పూత అని.

ఈ రీతిగా భవభూతి స్పర్శసుఖాన్ని దిక్కటంగా వర్ణించడం మూలాన నాయికా నాయకుల ఎడబాటు ఎంత దుస్సహమైనదో పాఠకులు సులభంగా వూహించుకోగలరు.

భార్యా భర్తృ సంబంధం ఎట్లా వుండాలో రాముని ద్వారా కవి లోకానికి సందేశమిస్తున్నాడు.

"అద్వైతం సుఖ దుఃఖయోః"—

సుఖదుఃఖములయందు ఒకటిగానేవుండాలి. ఏ యవస్థలోనూ కలిసియే వుండవలె. అదే హృదయమునకు శాంతినిచ్చేది. ముసలితనం వచ్చేకాలది ప్రీతి పెరుగుతుందేగాని తరుగదు.. కాలం జరిగేకొద్దీ అవరణలు తొలగిపోయి ప్రేమ పరిపక్వమై స్థిరత్వాన్ని పొందుతుంది అని."

ఈ శ్లోకంద్వారా సీతారాముల ఆదర్శ దాంపత్యాన్ని కవి సూచిస్తాడు.

సీతాపవాదవృత్తాంతాన్ని విన్న రాముడు "సాసితో గృహా శకుంతి కామిన" పెంపుడుపక్షిని కసాయివానికి అప్పగించినట్లు ఈ మైథిలిని మృత్యువుపాలు గావిస్తాను" అని ఎంతో బాధపడతాడు.

భవభూతి యీ నాటకంలో సాంఘిక ధర్మాలను అక్కడక్కడా పొందుపరచి తన రచనకు పరిపూర్ణత చేకూర్చాడు.

"వితరతి గురుః ప్రాజ్ఞే విద్యాం
యథైవ తథాజడే"

గురువు అందరికీ సమానంగానే విద్యాబోధన చేస్తాడు. తెలివిగలవాడికి ఎక్కువ చెప్పేదిలేదు. మందమతికి చెప్పకుండా వుండేదిలేదు. గురుబోధ సమానమైనా ఫలితాంశంలో భేదమేర్పడుతుంది. స్వచ్ఛమైన మణి బింబాన్ని గ్రహిస్తుంది. మట్టిముద్ద గ్రహించలేదు. ఇది త్రికాలా బాధ్యమైన సత్యమేగదా!

రాముడు లవుణ్ణి చూస్తాడు. వెంటనే అతని హృదయంలో నిష్కారణంగా లవుని మీద ప్రీతి ఏర్పడుతుంది. ఇందుకు ఇది మిత్థమంటూ ఎవరూ కారణం చెప్పలేరు. పొద్దుపొడవగనే తామర వికసించడానికి, చంద్రోదయంకాగానే చంద్రకాంత శిలలు ద్రవించడానికి బహిరంగ కారణాలేమున్నాయి? హేతు వేదో నిగూఢంగా వుంటుంది.

కాళిదాసు శాకుంతలంలో "రమ్యాణివీక్ష్య మధురాంశ్చ నిశమ్య శబ్దాన్" అనే శ్లోకంలో ఈ భావమునే చెప్పివున్నాడు.

లక్షణానుసారంగా నాటకంలో శృంగార వీరరసాలుమాత్రమే అంగిరసాలుగా అభివర్ణించబడాలి. "భవభూతి "ఏకో రసః కరుణ ఏవ" మొదలైన వాక్యాలద్వారా తనకుగల కరుణరసాభిమానాన్ని ప్రకటించుకొన్నప్పటికి అది నాటక లక్షణానికి విరుద్ధం కాబట్టి విప్రలంభ శృంగారానికే ప్రాధాన్యమిచ్చాడు. కరుణరసానికి స్థాయీభావం శోకం. నాటకం సుఖాంతం కావడంచేత కరుణరసానికి తావులేదు. సీతారాముల వియోగాన్ని అతిహృద్యంగా వర్ణించడంవల్లనూ, వారనుభవించిన శృంగారాదిచేష్టల స్మరణవల్లనూ ఉత్తర రామచరితలో పోషితమైనదివిప్రలంభ శృంగారమే. నిజంగా శృంగారం కంటే హృదయ స్పందనాన్ని కల్గించేది కరుణమే. కవికి కరుణరసంమీద అగ్గలమైన అభిమానం వున్నదనే విషయం ఇందులో స్పష్టంగా గోచరిస్తుంది మొదటి అంకంలో వేసుకున్న ప్రణాళికకు చివరి అంకంలో ఫలితం కనుపిస్తుంది. సీతా పునస్సమాగమానికి భవభూతి ప్రవేశపెట్టిన అంతర్నాటిక ఈ నాటకానికి జీవగర్ర. సీతాదేవి పాతివ్రత్యము, పావనత్వము ప్రజలచే గుర్తింపజేసి ఆమెను పరిశుద్ధురాలుగా కవి చిత్రించాడు. కాళిదాసు శృంగార ప్రధాన నాటకాలు రచించి కవికుల తిలకుడైనాడు భవభూతి ఆదర్శమూర్తులైన సీతారాముల పవిత్రగాథను లోకోత్తర నాటకరూపంలో చిత్రించి భారతీయులకు ఆరాధ్యుడైనాడు. అందుచేతనే "ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే" అన్ననానుడి సార్థకమైంది—

ఒక పూర్వకవి ఈ మహాకవిని ప్రశంసిస్తూ—

"భవభూతి మనాదృత్య నిర్వాణ
మతినా మయా
మురారి పదచింతాయాం మిద
మాధీయతేమనః"

సంసారసంపదను తృణీకరించి మోక్షమునందు ఆసక్తుడనై మురారి పదములను ధ్యానిస్తున్నాను అనే సామాన్యార్థంతోపాటు "భవభూతి కవినిపూర్తిగా ఆకళింపు చేసుకుని, బాగుగ గుర్తించి, మురారి మాటలను స్మరిస్తాను అను విశేషార్థం గూడా ఈ శ్లోకంలో ప్రతీయమాన మవుతుంది.

ఈ కవిత్రయ ప్రశంసలో ప్రథమ స్థానం భవభూతిదే అనుట రుజువవుతుంది.

భవమునందలి భూతి (ఐశ్వర్యము) కంటె భవభూతి మహాకవిని స్మరించుకోవడం జీవితానికి చరితార్థత. ★


9 తేది తిక్కవరపు రామిరెడ్డి వర్ధంతి సభలో డాక్టరు గోపాలరెడ్డి సన్మానితుడు బహుభాషావల్లి రంగాచారి.

వేరుశనగ

(4వ పేజి తరువాయి)

10 కిలోలు చల్లాలి.

ఆకుముడత

దీనిని ఆకుచుట్ట పురుగని కూడా అంటారు. ఈ గొంగళి పురుగు పచ్చ రంగులో వుండి నల్లని తలకలిగి వుంటుంది. ప్రారంభదశలో ఈ పురుగు లేతఆకులను తింటూ క్రమంగా ప్రక్కనున్న ఆకులను కలిపి మడిచి లోపలిభాగాలను తింటుంది. పురుగులు ఆశించిన ప్రారంభదశలో ఎకరాకు 10 కిలోల బి. హెచ్. సి. 10% పొడి చల్లవచ్చు. మెటాసిస్టాక్సు ఎకరానికి 300 మి. లి. గాని ఫెంత్రోథియాన్ 300 మి. లి. గాని, మలాథియాన్ 50% 500 మి. లి. గాని వాడి పురుగు బాధను నివారించుకొనవచ్చును. మన జిల్లాలో ఈ పురుగు బెడద ఎక్కువగా ఉంది.

పేను

ఈ పురుగులు మ దుప్పర గు లో ఉంటాయి. ఇవి గుంపులు గుంపులుగా చేరి లేతకొమ్మలు, లేతఆకులనుండి రసాన్ని పీలుస్తాయి. మొక్క పెరుగుదల కుంటు పడుతుంది. దీని నివారణకు మెటాసిస్టాక్సు 300 మి. లి. గాని, రోగార్ 250 మి. లి. గాని, డిమిక్రాన్ 100 మి. లి. గాని, ఫెనిత్రోథియాన్ 300 మి. లి. గాని 200 లీటర్ల నీటిలో కలిపి స్ప్రే చేయవచ్చును.

ఈ తెగుళ్ళలో తిక్కా ఆకుమచ్చ చాలా ముఖ్యమైంది. పైరు ఒకటి రెండు నెలల వయస్సులో వున్నప్పుడు ఇది ఆశిస్తుంది. ఈ మచ్చలు ఎక్కువగావుంటే ఆకులు ఎండిపోయి రాలిపోతాయి. పంట తగ్గిపోతుంది. విత్తనశుద్ధి ఈ రోగాన్నిలను, నివారిస్తుంది. గంధకపొడి (ఎకరానికి 8-10 కిలోలు) కొంత మట్టుకు నివారణ కలుగజేస్తుంది. కావున వంగిపైర్లు కూడా ప్రయోజనకరమే. పంట కరపటిదశలో కనబడితే నివారణ చర్యలు అనవసరం.

వెర్రితల అనే వైరస్‌రోగాన్ని ఒక్కొక్కప్పుడు మనం చూస్తాం. ఈ తెగులు తగిలిన మొక్క కృశించిపోతుంది. చిన్న ఆకులు ఉత్పత్తి అవతాయి. అవి ముడుచుకొని ముద్దగా తయారవుతాయి. కాపు పట్టదు. తెగులు తగిలిన మొక్కలను కాల్చివేయాలి. తెగులును విస్తరింపచేసే పురుగులను నివారించుటకు పారాథీయాన్ 50% ఎకరానికి 300 మి. లి. స్ప్రే చేయాలి. ★

పంచాంగం

ధనుర్మాసం

78 డిశంబరు 16తేది మొదలు 79 జనవరి 13 తేదివరకు ధనుర్మాసం వండుగనెల. ఇందు ప్రభాతసేవ భగవత్సేవకు తప్ప, మానవ శుభకార్యములు చేయరాదు.

మూలకార్తె

డిశంబరు 15 తేదిరాత్రి గం. 3-52లకు మూలకార్తె ప్రవేశం.

డిశంబరు తిథులు

16 శని	విదియ	రా. 7-14	గం. ప.
17 ఆది	తదియ	రా. 9-11	,,
18 సోమ	చవితి	రా. 11-34	,,
19 మంగళ	పంచమి	రా. 1-47	,,
20 బుధ	షష్ఠి	రా. 3-43	,,
21 గురు	సప్తమి	తె! 5-01	,,
22 శుక్ర	అష్టమి పూర్తి.		

సిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి ★

శ్రమశక్తిని దోచుకొని బలుస్తున్న పెట్టుబడిదారీ సమాజంమీద నిస్సహాయుని యుద్ధం

ఒక ఊరికథ

'ఒక ఊరికథ' నిజానికి ప్రతి ఊరికథ. మనం అనునిత్యం చూసే సర్వ సాధారణమైన సాంఘిక సంఘటనలు, పరిస్థితులను శాస్త్రీయ దృష్టితో సామాజిక కారణాలను విశ్లేషించే చిత్రం ఇది. దీన్ని అర్థంచేసుకోవడం కాస్త కష్టమే పైగా సగటు తెలుగు ప్రేక్షకుడు అటువంటి శాస్త్రీయ దృక్పథం కల్గిన చిత్రాలకు అలవాటు లేదు. 'కంటికి ఇంపైన' చిత్రాలు తప్ప, మరి కాస్త లోతుకువెళ్ళి మెదడుకు పని కల్పించే చిత్రాలకు తెలుగు ప్రేక్షకుడు నోచుకోలేదు గనుక 'ఒక ఊరికథ' విశిష్టతను అతను వెంటనే గుర్తించలేకపోవచ్చు.

సగటు ప్రేక్షకుడి సంగతి అటుంచండి. అతడ్ని ఒక విషయంలో బంధించి, అతని అభిరుచులకు అవగాహనకు సంకెళ్ళు విధించింది మన 'కళాసృష్టే' గనుక, అతణ్ణి తప్పుపట్టలేము. కళాత్మకసినిమాల కొగోగులు కేకలువేసే సమీక్షక మహాశయులకు సైతం 'ఒక ఊరికథ' అర్థంకాలేదంటే, అది మన దౌర్భాగ్యమేననాలి. కారుల శతి నతో కాలక్షేపం చేయడం తప్ప, అటు పరిశ్రమ పట్లగానీ, ఇటు ప్రేక్షకులపట్లగానీ తమకొక బాధ్యత ఉందన్న స్పృహలేదు. వారికి. కడకు 'ఇండియన్ఎక్స్‌ప్రెస్' వంటి పత్రికకూడా 'ఒక ఊరికథ'ను అర్థం చేసుకోలేకపోయిందంటే ఏమనుకోవాలి! 'ఒక ఊరికథ' దినపాయింటిగా ఉందని 'ఇండియన్ఎక్స్‌ప్రెస్' సమీక్షించింది. నిజానికి దినపాయింటిగా ఉంది 'ఒక ఊరి కథ' కాదు; ఇండియన్ఎక్స్‌ప్రెస్ సమీక్ష.

ప్రేమ్‌చంద్ రాసిన 'కఫన్' అనే హిందీ కథ ఈ చిత్రానికి మూలాధారం. సాదాగా చెప్పాలంటే, ఇది ఇద్దరు సోమరుల కథ. పనిచేయడానికి ఇష్టపడని 'పనికి

గోపాలకృష్ణ

మాలిన సోంబేరు'లైన అబ్బాకొడుకుల కథ ఇది. పని అనేదొక ఊబి అందులోకి దిగితే కూరుకుపోవడమేగానీ బయటపడడమనేది లేదన్నది వెంకయ్య సిద్ధాంతం. దాన్ని కొడుకు కిష్టయ్యకూడా ఒంటబట్టి స్తాడు. కిష్టయ్య నీలను పెళ్ళిచేసుకుంటాడు. ఆమె కాయకష్టంమీద సంసారం గడుస్తుంది. ఆమె గర్భవతి అవుతుంది. అప్పటికీ వాళ్ళలో మార్పురాదు. కడకు వైద్యసహాయంలేక నీల చనిపోతుంది. శవానికి క్రొత్తబట్ట కట్టాలి. అందుకోసం వెంకయ్య, కిష్టయ్య డబ్బులడుక్కుంటారు. దోసిళ్ళనిండా డబ్బులు - శవాన్ని సాగనంపడానికి డబ్బులు. ఆ డబ్బు వెంకయ్యలో వేడి పుట్టిస్తుంది. ఇంతవరకు ఎప్పుడూ లేని వేడి అతని శరీరంలో పుడుతుంది. "కిష్టా! ఈ డబ్బు ఎంత వేడి పుట్టిస్తుంది రా! గట్టిగా అదిమి పట్టుకోరా!" అంటాడు వెంకయ్య.

ఇదొక సినిమాకథ అంటే తెలుగు సినిమా ఫక్కాలున నవ్వుతుంది. సినిమాకు కావల్సిన కారవసాలా ఇందులో కలికానికైనా లేవు.

వెంకయ్య 'సోమరితనా'నికి వెనుక గొప్ప సామాజికావగాహన ఉంది. అది సిద్ధాంత పరమైందికాదు; అనుభవసిద్ధమైంది. అతని 'నాయన నాయన'కు పొలం ఉండేది; పెరుక్కున్నారు. 'నాయన'కు ఇల్లుండేది; అదీ పెరుక్కున్నారు. ఇంకేం మిగిలింది తనకు? గోచీ, అదీ 'పెరుక్కుంద్రా' అంటాడు వెంకయ్య. అదీ అతని పరిస్థితి.

'మొద్దుగాడు ఎద్దులాగా చేసి చేసి చస్తాడు; మోసగాడు మేసిమేసి బలుస్తాడ'న్నది అతని నమ్మకం. అనుభవంమీద ఏర్పడిన నమ్మకం.

శ్రమను దోచుకోవడం పెట్టుబడిదారీ సమాజ లక్షణం. ఒక్కరూపాయి కూలీ ఇచ్చేవాడు రెండురూపాయలకు సమానమయ్యే శ్రమను దోచుకుంటాడు. రెండు రూపాయల శ్రమను రూపాయికి అమ్ముకునే శ్రామికుడు నిత్యం దోపిడీకి గురికాక తప్పదు. ఐతే శ్రామికుడికి తాను దోపిడీ

—తరువాయి 10 వ పేజీలో

కలర్, స్కోప్ చిత్రాలకు పెట్టుబడి రావడంలేదు!

దర్శకుడు ఎం. మల్లికార్జునరావు ఇప్పుడు జయా ఆర్ట్సువారి చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఆ చిత్రనిర్మాణం పూర్తికాగానే నవచిత్ర బేనర్‌పై కృష్ణతో కలర్, స్కోప్‌లో ఒకచిత్రాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలియజేశాడు. ఆచిత్రం కొంత భాగం మలేసియాలో షూటింగ్ జరుగుతుందట!

మలేసియాలో తెలుగుచిత్రం షూటింగ్ 'అందమైన అనుభవం'తోనే ప్రారంభమైంది. విదేశాల్లో తెలుగుచిత్రాల షూటింగ్‌కు 'సాహసవంతుడు' నాంది పలికింది. ప్రేక్షకులకు షూటింగ్ ఎక్కడ జరిగిందీ అనే గ్లామర్ లేదు! ఆవిషయాన్ని 'సాహసవంతుడు' రుజువు చేసింది.

ఈ నాడు విడుదలయ్యే తెలుగుచిత్రాల తీరుతెన్నులు చూస్తుంటే కలర్‌లో తీయటమే వృథా అనిపిస్తుంది! ఇక మీదట 'స్కోప్'లో తీసినా కూడా వెనక్కుపోవచ్చు. ఎందుకంటే కలరు, స్కోప్ 'పే' చేయటంలేదు. ఇంత భారీయెత్తున ఖర్చు పెడుతుంటే నిర్మాతకు పెట్టుబడికూడా రావటంలేదు. వీటికితోడు విదేశాల్లో షూటింగ్! దీనివల్ల ఇంకా చాలా ఖర్చులు పెరుగుతాయి.

తెలుగు మార్కెట్ వీటిని ఆదరించేంత పెద్దదేంకాదు. చిన్నబడ్జెట్‌తో తీసుకున్న వారే క్షేమం!

తుక్కకాటుకు చెప్పుదెబ్బ!

రాష్ట్రప్రభుత్వం బంగారునంది బహుమతిని అందుకున్న 'చిలకమ్మ చెప్పింది' చిత్రాన్ని నిర్మించిన గోపీకృష్ణ ఇంటర్నేషనల్ వారు ఈరంకిశర్మ దర్శకత్వాన ఒక చిత్రానికి ఏం పేరు పెట్టారో తెలుసా- 'తుక్కకాటుకు చెప్పుదెబ్బ' అని! ఈ సామెతనుబట్టి కథ ఎట్లా ఉంటుందో ఊహించుకోవచ్చు. కథలో సస్పెన్స్ లేకుండా, పాత్రలను నడపటంలో సస్పెన్స్ ఉంటుందేమో చూడాలి.

'శారద'

సుభాషిణి ముందంజ

'శివరంజని'లో నటించిన సుభాషిణి పెద్ద అందగత్తె కాదు; గ్లామరు లేదు. ఆమె జయసుధ చెల్లెలు. ఆమెను ప్రోత్సహించే దర్శకులు, నిర్మాతలున్నారు. కాబట్టి పాప పట్టితే రాణిస్తుంది!

దాసరినారాయణరావు మంచి ప్రోత్సాహానిచ్చాడు సుభాషిణికి. వచ్చేసంవత్సర ఉత్తరార్థభాగంలోనే ఆమెకు ఆరుచిత్రాలు పైగా ఉన్నాయి. వీటిలో కన్నడ, తమిళం, మలయాళం కూడా ఉన్నాయి.

వాణిశ్రీ అమెరికా ప్రయాణం

వాణిశ్రీ వచ్చేసంవత్సరానికి ఎవరికీ కాల్‌షీట్స్ ఇవ్వటంలేదు. ఇప్పటికి అంగీకరించిన చిత్రాలన్నిటిని 1979 మార్చి నెలాఖరులోగా పూర్తిచేసి ఏప్రిల్‌నెలలో అమెరికా పర్యటనకు బయలుదేరుతుంది. రెండు

—తరువాయి 10 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

డి. బాబు — బాలిరెడ్డిపాళెం

దాసం గోపాలకృష్ణ దాసరి చిత్రాలకు తప్ప మరే చిత్రాలకూ పాటలు రాయడం లేదెందువల్ల?

★ ఎందుకు రాయటం లేదు? 'స్వర్గం నరకం' 'పెరమ్మ' డైలాగులుకూడా ఆయనే రాశారు.

సి. ఎస్. మురళీకృష్ణ — నాయుడుపేట

'దిక్కులేనివారు, అనాథలు నర్సులుగా ఉంటారు' అని 'రాధాకృష్ణ' చిత్రంలో శోభన్‌చేత అనిపించారు. నిజంగా లేదా?

★ ఆ చిత్రంలో జయప్రదకు దిక్కుంది కాబట్టి ఆమాట అన్నారు. ఆమెను ఆపని నుండి విరమింపచేయాలనే ఉద్దేశ్యంతో!

జి. సుబ్బరామరాజు — గూడూరు

"చెప్పిందిచేస్తా"లో డూప్ షాట్స్ వుంటే మీరు ఏశిక్ష విధించినా సిద్ధమేనని దర్శకుడు గోపీనాథ్ ఒక సభలో అన్నాడు; ఆ చిత్రంలో ఎన్నో డూప్ షాట్స్ ఉన్నాయి. ఏశిక్షవిధించాలో చెప్పండి?

★ నేనెందుకు చెప్పాలి? గోపీనాథ్‌నే అడగండి.

పి. వి. రమణారెడ్డి — నెల్లూరు

హీరో, విలన్ కొట్లాట పూర్తికానిదే పోలీసులురారు మన చిత్రాల్లో. కాస్త ముందుగావస్తే హీరోకి దెబ్బలు తప్పుతాయి కదా!

★ ముందేవస్తే మీరు సినిమా చూసి ఆనందించేదెట్లా?

కె. బాలసుబ్రహ్మణ్యం — వేంపాడు

గాయకుడు బి. ఆనంద్ స్వర్గీయ ఘంటసాల కుమారుడా?

★ ఘంటసాల కుమారుడయితే ఇంటిపేరు తగిలించుకోడా!

వసంత — వసంతనగర్

నమకాలర్స్ అంటే ఆపేరు వ్యక్తికి సంబంధముందా? లేక లాభనష్టాలు సమానమని అర్థమా?

★ వ్యక్తిపేరుకాదు! మీ రెట్లా అర్థం చేసుకున్నా ఫరవాలేదు.

ఆర్. నరేంద్రకుమార్ — నాయుడుపేట

'వయసుపిలిచింది'లో కమలహాసన్ పాటకగాంతేనా?

★ కాదు.

కె. మల్లీశ్వరరావు — నెల్లూరు

నేటి నటీమణుల్లో నటీమణి ఒక్క జయసుధే. ఏమంటారు?

★ జయసుధ ప్రతిభగలనటి.

బి. ఇందుమతి — నాయుడుపేట

జమునవలె కుక్కల్ని పెంచాలనిఉంది. మీ సలహా?

★ ఆమె యిప్పుడు మానేసింది!

బి. శ్రీమన్నారాయణ — ఆత్మకూరు

గ్లామర్‌కే విలువయిచ్చే ఈనాటి సినీరంగంలో సరితవంటి నటి తారాపథానికి చేరుకోగలదా!

★ టాలెంట్‌కు గుర్తింపు వస్తుంది. ★

ప్రశ్నోత్తరావళి

పాఠకులు ప్రశ్నలను ఈ క్రింది చిరునామాకు పంపాలి.

'శారద'

9A/2 దొరసామిగ్రామణి వీధి

మద్రాసు 26

తరతరాల అంతరాలను తొలగించిన తరం

భూకామందు మోచేతికింద బతుకంతా పతనం,

నాగేటి చాలున నడిచే నష్టనడక జీవితం.

తరం తెంపు తరం .... యిదే బానిసతనం.

గుండెల్లో బాధలు మోస్తూ, దుక్కిటెద్దు నీడన సాగుచేస్తూ నమ్ముకున్న ఊరుమ్మడి చెక్క కాస్తా పేదవాడి సొంతం.

తర తరాలుగా యీ దురాగతాలు సృష్టించిన అంతరాలను తొలగించింది మా తరం.

1978 భూ సంస్కరణల చట్టం మా బతుకు బాటను ప్రగతి వైపుకు మళ్ళించింది.

దీనివల్ల 2,95,221 ఎకరాలభూమి ప్రభుత్వాధీనం అయింది.

1978 జూలై 1 నుండి భూస్వాధీనపత్రోత్సవాలుజరిగాయి, 1,32,446 ఎకరాల భూమిని 73,847 మంది బలహీన వర్గాలవారికి సాగుకోసం యిచ్చారు. 65,983 మందికి యిళ్లు కట్టుకునేందుకు 4,887 ఎకరాల భూమి అందజేశారు, రాష్ట్రం మొత్తం మీద వున్న 52 శాతంమంది బలహీనవర్గాలవారి సంక్షేమంకోసం 1978–79 బడ్జెటులో రూ. 85 కోట్లు కేటాయించారు; రూ. 23 కోట్లు సంస్థాగతంగా ఆర్థికసహాయం అందుతుంది. వెనుకబడిన కులాలు, తదితర బలహీనవర్గాలకోసం ఏర్పాటుచేసిన ఆర్థికసహాయక సంస్థలు రూ. 43 కోట్లు ఖర్చయ్యే వివిధపథకాలు రూపొందించాయి. ఈ పథకాలవల్ల మూడులక్షలమంది బలహీనవర్గాల ప్రజలు ప్రయోజనం పొందుతారు.

ఆర్థిక, సాంఘిక అంతరాలతో చీకట్లు ముసిరిన వెనకటితరానికి తెరపడింది.

నేడు బడుగు మనిషి వాకిట సేలతలి నూతన తరానికి నాంది పాడింది.

డైరెక్టరు జెనరల్,

సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

29/78 79.

అన్నివిధములైన రబ్బరుస్టాంపులు



అరుణా రబ్బరుస్టాంప్ వర్క్సు
తిప్పా జనార్దనవీధి - నెల్లూరు.

అన్ని చర్మవ్యాధులు

మొండివైనను మరల రాకుండ
నివారణ చేయబడును.
ప్రతి ఆదివారం సంప్రదించబడును.

M. A. నిలయం (Regd)

మురళీ పిక్చరుప్యాలెస్ వద్ద
నెల్లూరు ఫార్మసి ఎదురువీధి
ట్రంకురోడ్డు - నెల్లూరు-1. (ఆం. ప్ర.)
పోస్టుద్వారాకూడా చికిత్సగలదు.

విశ్వరహస్య ప్రకాశము

సృష్టిమొదలుకొని నేటివరకు జరిగిన మానవజీవిత పరిణామ వాస్తవగాథ.

గ్రంథకర్త "రాజవైద్య" "ఆయుర్వేదాచార్య" కీ.శే. కానంపూడి మల్లికొండయ్యా చార్యులు. గ్రంథమువెల రూ. 16-00 లు, ప్రమాణ శిక్షకము రూ. 2-00 లు పోస్టేజి అధనము వ్రతిఒక్కరు చదవితీరవలసిన గ్రంథములు అన్నివివరములకు 25 పై. పోస్టేజి స్టాంపుతో ఈక్రింది అడ్రసుకు నేడే వ్రాయండి: గ్రంథ ప్రకాశకులు:

శ్రీ బ్రహ్మానంద
ఆయుర్వేద నిలయం
మరుగుళ్ళ పోస్టు వయా ఆత్మకూరు,
నెల్లూరు జిల్లా.

ప్రకటన

నెల్లూరు జిల్లా గూడూరు తాలూకా ఓడూరుమజిరా యెగువరజాపాళెం గ్రామ కాపురస్తులైన కొండూరు పురుషోత్తమ రాజాగారు మాకు తండ్రిగారు, వారికి మేము నలుగురు కుమారులమూ, భార్యముగ్గురు కుమార్తెలమువున్నాము. ఒక కుమార్తెకు వివాహము కావలసియున్నది. మాతండ్రి గారున్నూ మేమున్నూ ఏకకుటుంబముగా వున్నాము. మా కుటుంబ ఆస్తులు ఇంత వరకు పంపకము చేసుకొనలేదు. మాకు ఓడూరు యెగువరజాపాళెంలో షుమారు 50 యకరముల మెట్టభూమి వున్నది. అందులో షుమారు 2 యకరములలో నిమ్మతోటవున్నది. సదరు యావత్తు 50 యకరములు మాతాతగారైన కొండూరు కొండ్రాజుగారిది. వారి తదనంతరము మా కుటుంబమునకు రాబడినది. సదరుఆస్తి మా పిత్రార్జితమైనది. అందులో మాకున్నూ మాతండ్రిగారికిన్ని సమాన హక్కులు కలిగివున్నాము. మాతండ్రి గారైన కొండూరు పురుషోత్తమ రాజాగారు చెడ్డఅలవాట్లకులోనై, సదరు ఆస్తులను మాకు తెలియకుండా అమ్మచూపి నట్లు మాకు తెలియవచ్చినది. అట్టి సదరు ఆస్తులను అమ్ముటకు సదరు పురుషోత్తమ రాజాగారికి హక్కులేదు. సదరు పురుషోత్తమరాజాగారి దగ్గరనుండి ఎవరైనా ఏదైనా విక్రయము, కౌలట్లు వగైరా పరాధీనములు చేయించుకొన్నచో అట్టి పరాధీనములు చెల్లవు. సదరు పరాధీనములు మా హక్కులకు భంగము కలిగించవు. సదరు పురుషోత్తమరాజాగారు చేయు ఋణములకు మేము మాఆస్తులు బాధ్యులుకాదు.

—కొండూరు వెంకటనారాయణరాజు
—కొండూరు మురళీమోహన్‌రాజు
—కొండూరు వసంతకుమార్‌రాజు
—కొండూరు సుధాకరరాజు.

పెండ్లిండ్లు

పెండ్లిళ్ల కీర్తిక అవ్యవస్థ తప్పి పోతున్నది. స్థలాభావమో, మరో అనా కర్యమో, కారణం ఏదైనా లోపం జరుగు తున్నది. పాఠకులు దయచేసి సహకరించ వలసిన మనవి.

అక్టోబరులో వేలాది పెండ్లిండ్లు జరిగాయి. ఒక్కటీ జాప్యం చేయలేపోయాము. మాజీ కేంద్ర మంత్రి, సోషలిస్టు సిద్ధాంతి శ్రీ కె.వి. రఘునాథరెడ్డి - డాక్టరు సరోజినీరెడ్డిగారల పుత్రుడు శ్రీ జె.శివ, మేనమామ - హైదరాబాదు పారిశ్రామికుడు శ్రీ సి. వెంగళరెడ్డి కుమార్తె సునందతోనూ; ఒక్కోదయే ఉపిరికొల్పిన కావలి ఆదర్శనీతి శ్రీ దొడ్ల రామచంద్రారెడ్డి తనయ శ్రీకళకు, నిడిగుంటపాళెం స్వర్గీయ చెన్నారెడ్డి రఘురామ రెడ్డి తనయుడు వేణుగోపాలరెడ్డికి; సౌజన్య మూర్తి, శాంతస్వభావి, చిత్తూరు జిల్లా సెషన్సుజడ్జి శ్రీ రేబాల రామచంద్రారెడ్డి కుమారుడు వెంకటరమణా రెడ్డికి, నెల్లూరు - శ్రీ జి. రామసుబ్బారెడ్డి కుమార్తె సులోచనకు, గండిపాళెం ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ పి.పి. నారాయణ రెడ్డి పుత్రిక శోభారాణికి; అరుణ వెంకట సుబ్బారెడ్డి పుత్రుడు, జూనియర్ ఇంజనీరు వెంకటశ్రీధర్ రెడ్డికి; శ్రీ దొడ్ల వెంకటనరసా రెడ్డి కుమారుడు వెంకటశివప్రసాద్‌కు; శ్రీ టి. ఆర్. లక్ష్మణరెడ్డి కుమార్తె శోభకు, గూడూరు లెక్చరరు శ్రీ వై. గోపాలరావు అన్నకుమారుడు నాగేశ్వరరావుకు, నెల్లూరు శ్రీ పులుమాడి సుబ్బరామయ్య చెల్లెలు జ్ఞానప్రసూనకు; వరకవిపూడి మ్యాళ్లు, హోస్టళ్లు నిర్వాహకుడుగా జగమెరిగిన బ్రాహ్మడు, మాట మర్యాదకల్గిన హాస్యాలైన యువకుడు శ్రీ పేర్నాటి గోపాలరెడ్డి తమ్ముళ్లు, రామచంద్రారెడ్డి గారి కుమారులు రాజారామరెడ్డి, విజయలక్ష్మణరెడ్డిలకు వరుసగా ఈదగాలి శ్రీ పోదారెడ్డి బలరామరెడ్డి కుమార్తె లక్ష్మి సుభాషిణి, కుమ్మరపాళెం శ్రీ దువ్వూరు సుబ్బరామరెడ్డి కుమార్తె భార్గవిలకు; నెల్లూరు రైల్వేఫీడర్సురోడ్డువాసి శ్రీ ఎం. ఆర్. విజయరామరాజు అమ్మాయి సుజని దొరతికి; విశాఖపట్టణం వరుడు విలియం ఇమ్మాన్యుల్ ఎడ్విన్‌కు; నెల్లూరుశెట్టిగుంటరోడ్డువాసి శ్రీ వచ్చవ యర్రయ్య కుమారుడు రమణయ్యకు, చవటపాళెం శ్రీ వల్లూరు రామలింగయ్య కుమార్తె లక్ష్మమ్మకు; ప్రెస్‌వర్కరుగావుండి ఓ.ఆర్.యిన విశ్వాసపాత్రుడు, వెంకటగిరివాసి శ్రీ కోనా శంకరదాస్ కుమారుడు బాలాజీదాస్‌కు, నాయుడుపేట పాత్రాలపాటి సుందరయ్య కుమార్తె విజయలక్ష్మికి వివాహాలుజరిగాయి.

ఇవన్నీ అక్టోబరు వివాహాలు. ఇంత ఆలస్యపువార్తలు ఇక్కడివారికి ఎల్సెట్టుగా వుండవచ్చు; కాని జిల్లా బయటవున్న అసంఖ్యాకులైన పాఠకులకుమాత్రం కొత్తగా, ఆసక్తిదాయకంగానే వుంటాయి. వారికొరకే ఈ పాతవార్తలు.

కొత్త కళ్యాణాలు

చిన్నమాటలతో, శిల్పలైన భావాలు తేలిగ్గా తేటతెల్లంగా వ్యక్తం చేయగలిగిన సామ్యంలేని సినిమారచయిత, అభ్యుదయ భావకుడు ఆదార్య ఆత్రేయ కుమార్తె స్వర్ణలతకు, శ్రీ పి. నరసింహమూర్తి కుమారుడు జ్యోతిప్రసాద్‌కు డిసెంబరు 4తేది తిరుపతి కొండమీద వెంకటేశ్వరుని సాన్నిధ్యంలో వివాహం జరిగింది.

, , ,

హోటల్ అన్నపూర్ణ నిర్వాహకుడు, జర్నలిస్టు, 'నా సీమ' ఉన్నపిత శ్రీ తుంగా రాజగోపాలరెడ్డి తనయ రాజేశ్వరికి, విజయ్‌కు 8తేది రాత్రి స్నేహితుల సందడితో చక్కగా వివాహం జరిగింది.

, , ,

'నా సీమ' పోషక పిత, వ్యక్తిగా సౌమ్యుడు, జర్నలిస్టుగా పదిదుడుకులు లేని రచయిత శ్రీ బి. సుధాకరరెడ్డి తమ్ముడు జితేంద్రకు, బుచ్చి - జనరపాళెం వాసి శ్రీ దువ్వూరు సుందరరామరెడ్డిగారి కుమార్తె దేవసేనకు 19తేది శుభవేళ వధువు ఇంట చూపులు కలిశాయి.

, , ,

సర్వప్రియుడు, స్నేహపాత్రుడు, సహాయశీలి, నిరాడంబరుడైన నెల్లూరు వార్డుడివిజన్ హెడ్‌డ్రాఫ్ట్‌మెన్ శ్రీ అక్కెం రమణయ్య (రెడ్డి) కుమార్తె శంకరకుమారికి; శ్రీ రావూరు రామరెడ్డి కుమారుడు వుత్తూరు జూనియర్ కాలేజి లెక్చరరు శ్రీనివాసులురెడ్డి ఎం.ఎ. ఎం.ఫిల్. కి 6 తేది రమణయ్య స్వగ్రామం ఇనుకుర్తిలో వివాహం జరిగింది. రమణయ్య మంచితనం పెండ్లికి వచ్చిన స్నేహకోటిలో ప్రతిబింబించింది. ★

ఒక ఊరికథ

(9 వ పేజీకొరవ)

లోనౌతున్నాననే స్పృహ ఉండదు. ఆ స్పృహ దట్టంగా ఉన్నవాడు వెంకయ్య. వఎ అనేదొక ఊరి అంటాడతను. ఆ ఊరిని ధనవంతులు సృష్టిస్తున్నారు. ధనవంతుడు మోసగాడు సమానార్థకాలు. మోసగాడుకానివాడు ధనవంతుడుకాలేడు. మనిషికీ మనిషికీ మధ్య డబ్బులావాదేవీలు తప్ప మరేమీ మిగల్చని సమాజానికి నాయకుడు ఆ మోసగాడు. అది అనుభవంతో - తరతరాల అనుభవంతో - గుర్తించినవాడుగనుక వెంకయ్య పనికి విముఖు. పనిచేసి మోసగాడికి మరింత బలుపు నివ్వడం అతని తత్వానికి విరుద్ధం. ఒకవేళ పని చేయాల్సివచ్చినా, కసికొద్దీ తన శ్రమను దాచుకొంటాడు, ఆర్థాకలి తీర్చుకోడానికి తన శ్రమను పరాకరికి దోచిపెట్టి, వారిని బలిసేట్టు చేయడం కంటే, తాను ఆకలితో మాడుతూ పడుకోవడం మేలని అతని సిద్ధాంతం.

అంటే, శ్రమశక్తిని దోచుకొని బలిసే పెట్టుబడిదారీ సమాజంమీద అతనిదొక నిస్సహాయనిశ్శబ్దపోరాటమన్నమాట. అందుకు తన కుమారుణ్ణికూడా సిద్ధంచేస్తున్నాడు. ఐతే ఆ తత్వం కిష్టయ్యకింకా పూర్తిగా ఒంటబట్టలేదు. అందువల్ల అతను అప్పుడప్పుడు దోపిడీకిగురై, తన శ్రమకు తగిన ఫలితం పొందాలని 'మోసగాడి' కాళ్లా వేళ్లా పడుతుంటాడు.

వెంకయ్య ఆకలుకు తనశ్రమను ధారపోయడేగానీ, తనకు అవసరమైతే ఒళ్లుదాచుకోడు. వర్షానికి కూలిపోయిన తన గుడిసెను బాగుచేసుకోవడంకోసం అతనుపడిన శ్రమద్వారా దీన్ని స్ఫురింపచేస్తాడు దర్శకుడు.

జీతంలో వాళ్లజీవితాల్లో నీలప్రవేశిస్తుంది; వాళ్లకు పోషకురాలవుతుంది. ఆమె ప్రసవవేదన ననుభవిస్తుంటే, మంత్రసానిని తీసుకురావాలని కిష్టయ్య ఆశపడ్తాడు. కానీ వెంకయ్య నిర్లిప్తంగా ఉంటాడు. డబ్బులేనిదే మంత్రసానిరాదని అతనికి తెలుసు. అది వెంకయ్య సోమరితనం అనగానీ, కఠినత్వం అనికానీ అనుకోకూడదు. అటువంటి అనుభవాలు అతనికి జీవితంలో తొమ్మిదిసార్లు ఎదురైనాయి. వెంకయ్యభార్య తొమ్మిదిమందిని ప్రసవించింది. ఎనిమిదిమంది చనిపోయారు. ప్రతిప్రసవానికీ, ప్రతిచావుకీ వెంకయ్య వైద్యసహాయం కోసం అరాటపడి వుంటాడు. కానీ ఈ సమాజంలో వైద్యసహాయానికికూడా డబ్బుకావాలి. ప్రాణాలకు డబ్బుకు ముడి; మనిషికీ మనిషికీ మధ్య డబ్బుముడి. అది వెంకయ్య నిర్లిప్తతలోని భావం.

నీలచనిపోతుంది, శవంమీద కొత్తగుడ్డ కప్పాలి. అందుకు డబ్బుకావాలి. శవానికి డబ్బుకుముడి; అడుక్కోడానికి బయల్దేరారు ఇద్దరూ. వెంకయ్యతత్వానికి అది విరుద్ధం. దొంగతనంచేస్తాడు. కానీ అడుక్కోడు. అడుక్కొనేవాడే అయితే నీలను బ్రతికించుకోడానికి అడుక్కొని వుండేవాడు. అతనికితెలుసు దోపిడీదారైన మోసగాడు తోటిమనిషిప్రాణాలకువిలువివ్వడు; శవాన్ని గౌరవిస్తాడు. ప్రాణంపోతుందన్న దమ్మిడీ యివ్వనివాడు శవంమీద జాలిచూపుతాడు. అది శవసంస్కారం. ఈ సమాజవైఖరిని బయటపెట్టడానికి వెంకయ్య బయల్దేరాడు. అది అడుక్కోవడంకాదు.

కష్టానికి తగినకూలి యివ్వమని అడిగినందుకు ఛీత్కరించి తరిమికొట్టిన 'మోసగాడ్లే' ఇప్పుడు జాలిగా డబ్బులువిసిరేస్తారు. ఆ డబ్బు వెంకయ్యలో వేడి పుట్టిస్తుంది. ఎవ్వరూ ఎరగనివేడిఅది. అతనిలో నిర్లిప్తత పోతుంది. డబ్బు వెంకయ్యను కూడా గెల్చింది; ఇక వెంకయ్య బ్రతుకు వాడిపోయినట్టే—అని చెప్పడానికి కాలోలు కాలిపోతున్న ఫిల్మును చూపుతూ చిత్రాన్ని ముగిస్తాడు.

మృణాల్ సేన్ దర్శకత్వప్రతిభకు 'ఒకఊరికథ' పరాకాష్ఠ. ఇందులో ప్రతి సన్నివేశాన్ని గూర్చి వివరంగా రాయాలని ఉంది. ప్రతి అంగుళమూ ప్రతి భావ్యతంగా ఉన్న చిత్రం ఇది. ఇందులోని ప్రతి అంశమూ చిత్రానికి బలాన్నిచ్చింది. సంగీతం (విజయరాఘవరావు), ఎడిటింగ్, కెమరా (మహజన్)—అన్నీకథతో ఇమిడిపోయాయి. సాహిత్యంమాత్రం తృప్తికరంగాలేదు. వీరేంద్రనాథ్ మాటల రచనలో సహజత్వంలోపించింది. చిత్ర ప్రారంభంలో కిష్టయ్య 'తాల్కొక్కటా, బాన్చను' అంటాడు. అది తెలంగాణా వాడుక, కానీ పాత్రలమాటల్లో ఆ యాస కనబడదు

వాసుదేవరావు, మమతాశంకర్, నారాయణరావు అత్యంతసహజంగా నటించారు. వాసుదేవరావు సంభాషణోచ్చారణలో లోపంఉన్నా నటన ఆ లోటును కొంతవరకు పూరించింది. ఐనా అదిలోపమే!

మొత్తమ్మీద 'ఒకఊరికథ' తెలుగు సినిమాను చెరవిడిపించింది. ★

సినిమా

(5 వ పేజీకొరవ)

నెలల పర్యటన అనంతరం ఆమె జాన్ మొదటివారంలో స్వదేశానికి తిరిగివస్తుంది

ఎం. ఎస్. రెడ్డి - శోభన్‌బాబు

ఎం. ఎస్. రెడ్డి 'రామబాణం' చిత్రం పూర్తిగావచ్చింది. జనవరిలో విడుదలకు సిద్ధంమవుతుంది.

ఈ 'రామబాణం' చిత్రానికి ముందే ఆయన 'మాణిక్యవీణ' ను ప్రారంభించాలనుకున్నారు. కాని కారణాంతరాలవల్ల దాన్ని తాత్కాలికంగా వాయిదావేసి 'రామబాణా'న్ని పూర్తిచేశారు,

ఇప్పుడీ చిత్రం కాగానే 'మాణిక్యవీణ'ను ప్రారంభిస్తారు, ఈ చిత్రంలో శోభన్‌బాబు, జయసుధ నటిస్తారని మొదట్లో అన్నారు. శోభన్‌బాబు దగ్గర కాల్‌షీట్సుకూడా తీసుకున్నారు.

కాని యిప్పుడు వినవచ్చిందేమంటే 'మాణిక్యవీణ'లో శోభన్‌బాబు నటించటం లేదు. కారణమేమిటో బయటికి రాలేదు! రెడ్డిగారు తీసేరారా? శోభన్‌బాబు మానుకున్నారా? అని సందేహం.

శోభన్‌బాబు మానుకుని ఉంటే - అతను వదులుకున్న చిత్రల్లో యిది రెండోది! - మొదటిది 'హేమాహేమీలు'.

మాంట్రెయల్‌కు 'అనుగ్రహం'

'అనుగ్రహం' తెలుగుచిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు ఆదరించలేదు. సామాన్యప్రేక్షకులకి నచ్చలేదనుకుందాం. పోనీ 'క్లాస్' ప్రేక్షకులయినా చూచి అభినందించారా అంటే అదీలేదు. 'అప్పికొండ సాబు' ఎవరికీ నచ్చలేదు.

కాని ఆ చిత్రాన్ని మాంట్రియల్‌లో జరుగుతున్న అంతర్జాతీయ చలనచిత్రోత్సవానికి ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఎందుకంటే - శ్యాంబెనెగల్ దర్శకత్వం వహించాడు కాబట్టి! దర్శకునికి అంతర్జాతీయ ఖ్యాతి వస్తే, ఆయన డైరక్టుచేసిన చిత్రాలకు గుర్తింపు వస్తుంది!

నటుడుగా దాసరి!

దాసరినారాయణరావు ప్రస్తుతః నటుడు, తర్వాత రచయిత, ఆ తర్వాత డైరక్టరయ్యాడు! ఆయనకు నాటకానుభవం విపరీతంగాఉంది. డైరక్టరుగా జీవితంలో నటుడుగా ముందుకురాలేదాయన! కానీ 'స్వర్గం-నరకం' లో వేసిన వేషంతో ప్రేక్షకులందర్నీ ఆకట్టుకున్నారు.

ఇప్పుడు మావుళ్ళయ్య నిర్మిస్తున్న చిత్రంలో ఆయనప్రక్కన ప్రభ, దీప నటిస్తున్నారు. దాసరి హీరోవేషం అంటే మామూలు తెలుగుహీరోకాదని తెలుస్తుంది. ఏదో క్రొత్తవెరైటీ ఉంటుంది! కాకపోతే ఆయన వేస్తాడా? ★

ఇల్లు అమ్మబడును

నెల్లూరు సంతపేట, బొగ్గులువీధిలో సున్న వార్డు 11, డోర్ నెం. 825 గల 21 అంకణముల ఖాళీస్థలం, అందులోని 11 అంకణముల కట్టుబడి వెంటనే అమ్మబడును. వివరములకు:

నజీర్ అండ్ కో.,
పెద్దబజారు - నెల్లూరు.
ఫోను: 896.

అభినందనలు

మావూరిలో 18.12.78 తేదిన

ది వైశ్యా బ్యాంకు లి.,

వారి బ్రాంచిని ప్రారంభించుచున్న తరుణంలో
వారికి మా శుభాభినందనలు

బి. రామచంద్రారెడ్డి
కమలపాడుల ఎక్స్‌పోర్టర్స్ & లారీ ఓనర్సు
కావలి కొత్తపల్లి.

నీలం హనుమారెడ్డి
ఫర్టిలైజర్ డీలర్ - హార్‌ఫెడ్,
కావలికొత్తపల్లి.

జిల్లావార్తలు

(1వ పేజీ తరువాయి)

తుందిరటి. సెప్టెంబరులో ఆ చెట్టు కూడా కొట్టివేయడంతో, స్కూలు ఆవాళ అయిపోయింది. ఏదవ తరగతి తప్ప, తక్కిన తరగతులు ఒక్టోబరునుండి జర గడంలేదు. ఆ ఒక్కక్లాసు మాత్రం ఏదో అద్దెకొంపలో కాలో లు జరుగుతున్నది.

ఈ స్కూలుకు ఒక బి ఇడి. హెడ్మాస్టరు, 11 మంది టీచర్లు, ఆ రెండ రు, రెండతైను వున్నారు. నెలతిరిగేటప్పటికి రూ 4200 లు జీతాలివ్వాలి. అయ్యవార్లు మాత్రంవచ్చి అటెండెన్సు ఇచ్చిపోతారు. పిల్లలు రావలసినపనేలేదు. అంటే ఇది టీచర్లకోసం స్కూలే కాని, పిల్లలకోసం కాదన్నమాట!

ఒక అప్పర్‌ప్రయిమరీస్కూలుకు ఇంత దౌర్భాగ్యస్థితి రావడానికి ఎవరి నిర్లక్ష్యం కారణం? సంవత్సరంనాడు భవనం కూలి పోతే, దాన్ని పునర్నిర్మించలేక పోయారా? పునర్నిర్మాణానికి గతిలేకపోతే, తాత్కాలి కంగా పూరిపాకనైనా వేయలేకపోయారా? దానికి గతిలేకుంటే అద్దెకైనా ఏదైనా కొంప తీసుకోలేక పోయారా? సమితివాళ్లు పట్టించుకోకుంటే పూళ్లోవాళ్లు ఏమిచేస్తున్నారు? అందరూకలసి 320 మంది బాల బాలికల జీవితాలను ఒక సంవత్సరంపాటు బలిదానం చేశారు!

చెప్పుకుంటే సిగ్గుపోయే ఇటువంటి విషయాలు ఇంకా ఎన్నోవుండవచ్చుకాని, మేము మొదటగా వివరం ఇదే!

గుడ్డి దివాణం!

బుచ్చిరెడ్డిపాలెంకు రెండు మూడు మైళ్లలో వుండే వవ్వేరుకు బస్సులేదట! ఈ విశేషం ఇది కొత్తవార్తే! ఎందుకంటే, వవ్వేరు సస్యశ్యామలంగా, సుసంపన్నంగా వున్నగ్రామం. విద్యావంతులు, ఉన్నతోద్యోగులున్న గ్రామస్తులు కలిగిన గ్రామం. పైగా రాజకీయంగా అనాదిగా పలుకుబడి వున్న బుచ్చి ప్రక్కగ్రామం. అటువంటి వూరికి బస్సులేదంటే వార్తగాక మరేమవుతుంది?

ఇంకా విచిత్రమైన, విదారకరమైన విషయం ఒకటుంది. ఆ గ్రామస్తులొకరు చెప్పినదానినిబట్టి, 1972లో ఆ వూరికి ఒక 'గెస్టు' బస్సునువేశారట. ఈ ఆరేళ్ళ నుండి ఆ బస్సు ఒక్కట్రిప్పుకూడా రాలేదట. నెల్లూరులో రికార్డులు పరిశీలిస్తే అది క్రమంతప్పకుండా వవ్వేరుకు పోతున్నట్టున్నదట. ఇదీ నిజమైతే ఎంతదగానో, ఎంత మోసమో చూడండి! మన రవాణాశాఖ ఎంత గుడ్డిదివాణంగా, అవినీతిమయంగా వుందో దీనివల్ల తెలుస్తుంది.

ఇప్పుడుండే ఆర్. టి. ఓ గారు చెప్పకుంటే ఓపికగా విని చర్యతీసుకునేవారు వవ్వేరు గ్రామస్తులు పోయి చెప్పుకుంటే అయ్యా, రికార్డు పకడ్బందీగా వుంది, దానిమీద నేనేమీ చర్య తీసుకోలేనని తన నిస్సహాయతను ప్రకటించి మరొకబస్సు పోయేటట్టు ఏర్పాటుచేశాడట. అది వాలుగు రోజులు పోయి, ముగించిందట. ఇప్పుడు వల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డి చమత్కరించి నట్టు, ఆ వూరికి ఎ. పి. ఎస్. 11 (రెండు కాళ్ళవాహనం)తప్ప మరోమార్గం లేదు అదీ సంగతి!

ఎం.ఎల్.ఎ. సుందరరామయ్యగారూ! ఇది మీ రాజ్యంలోని వ్యవహారం కాస్త విచారించి వవ్వేరు వాసులకు బస్సురోగం కల్గించండి, మీపేరు చెప్పుకుంటారు!

ఇటువంటి అన్యాయాలు, అవకతవకలు ... లో వచ్చినప్పుడు కలెక్టరుగారు ... సుకోగలిగితే బాగుంటుంది ఇది ... కలెక్టర్లందరూ ఆ పనిచేసేవారు. గోపాలరావుగారికి అంత తీరిక, అంత ఓపిక ... లక్ష్యమూ వున్నట్టులేదు.

దంతవైద్యపరికరాలులేని సూళ్లూరుపేట హాస్పిటల్!

మందులుంటేడాక్టర్లుండరు డాక్టర్లుంటే మందులుండవు ఇది మన ప్రభుత్వాస్పత్రుల ప్రతిభ. ఆ రెండూ వున్న ఆస్పత్రుల్లో వైద్యపరికరాలకు కరువు ఏర్పడ్తుంది. వీటిలో ఏ ఒక్కటిలేకపోయినా ఆ ఆస్పత్రి నిరర్థకం, నిష్ప్రయోజనం.

సూళ్లూరుపేట గవర్నమెంట్ హాస్పిటల్ మూడవరకానికి చెందింది. అందులో దాదాపు రెండేళ్ళక్రితం దంతవైద్యవిభాగ మంటూ ప్రత్యేకంగా ఏర్పాటుచేయడమే గాక, దానికొక డాక్టర్నుకూడా నియమించారు. అంతే; అంతటితో తమపని పూర్తయిపోయిందన్నట్టు చేతులు దులిపేసుకుంది వైద్యశాఖ. కానీ ఈనాటిదాకా ఆ విభాగంలో దంతవైద్యపరికరాలు సమకూర్చలేదు. పంటిజబ్బుతో ఆస్పత్రి వెళ్లినవారికి ఏవో రెండుమాత్రలిచ్చి పంపుతున్నారు; పరికరాలేవుకాబట్టి ఇంతకంటే చేయగల్గిందేమీ లేదంటున్నారు.

ఈ మాత్రానికి దంతవైద్యవిభాగాన్ని ఏర్పర్చడమెందుకు? డాక్టర్నునియమించడమెందుకు? దంతవైద్యపరికరాలు కూడా సరఫరా చేయలేనంత దౌర్భాగ్యస్థితిలో ఉందా మన వైద్యశాఖ?

అధ్వాన్నస్థితిలోవున్న రోడ్లు!

జిల్లాలో రోడ్ల పరిస్థితినిగూర్చి వ్రాయాలంటే భారతమవుతుంది. ఏరోడ్డు చూసినా 'అద్వానం చెఱుక్కద్దె'మే! చక్కని రాజమార్గము లక్కర్లేదు; గుంటలుగోతులు లేని సాదారోడ్డు వుంటేచాలు. వానాకాలం అడుగడుగుకు మడుగులుగా మారని రోడ్లు చాలు. ఈ జిల్లామొత్తంమీద ఏ ఊరికి ఉంది ఆ మాత్రంరోడ్డు చెప్పమనండి అధికారులను?

వెంకటాచలం – మత్తుకూరు రోడ్డును గూర్చి మొత్తుకోవడమేగాని, దాన్ని ఎత్తు కున్నవాడేలేడు. సమితి ఆధీనంనుండి జి.ప.కు, జి.ప. నుండి ఆర్. అండ్ బి. కి ఇట్లా పెత్తనాలు మారడమేతప్ప రోడ్డు పరిస్థితి మాత్రం మారలేదు. రోజుకు ఏడెనిమిది బస్సులు నడుస్తుంటాయి. ఈ రోడ్డుమీద. 20 మైళ్ల ప్రయాణించాలంటే 2 గంటలు పడ్తుంది. వెంకటాచలం నుండి సర్వేపల్లిదాకా ఫర్వాలేదు. ఆ తర్వాత మొదలవుతుంది. ఎవరికిచెప్పుకొన్నా పట్టించుకోరు; ఏంచెయ్యాలి?

కప్పలదొరువు – గుంటపాళెం రోడ్డుది మరింత దీన పరిస్థితి. 1956 మార్చిలో ఈ రోడ్డు ప్రారంభించారట. ఇప్పటికి ఇంకా పూర్తికాలేదు. వంటపాళెంనుంచి ఈపూరు వెంకన్నపాళెందాకా రోడ్డు వేస్తున్నారు. కప్పలదొరువు రోడ్డును దానితో కలిపితే సౌకర్యంగా ఉంటుంది. అందువల్ల వరగలి, తమ్మినపట్నం, లింగవరం గ్రామాలకుకూడా ప్రయాణసౌకర్యం ఏర్పడ్తుంది. కాబట్టి కప్పలదొరువు వంటపాళెం రోడ్డు పనిపూర్తిచేయిస్తే వేలాది ప్రజలకు అనుకూలంగా ఉంటుంది.

బస్సుదిగబోయి దుర్మరణం!

నెల్లూరు నుంచి రాపూరు వెళ్ళే ఎం డి హెచ్ 2592 బస్సులో ప్రయాణిస్తున్న ఇండ్లూరి మస్తాన్‌రెడ్డి అనే 20 ఏండ్ల యువకుడు ఏపూరు బస్టాండులో దారుణ మరణానికి గురైనాడు. మస్తాన్ రెడ్డి బస్సు దిగేటప్పుడు డ్రైవర్ స్లో చేసి దిగివుంటాడని స్పీడుగా నడిపాడట. కానీ పాపం అతను అప్పటికి బస్సుదిగలేదు. 20 గజాలు బస్సుతోపాటు ఈడ్చుకొనిపోయి ప్రాణాలు వదిలాడు. ప్రయాణికులు దిగారో లేదో చూసేటపుడు, టికెట్ కూడా ఉండడంలేదు డ్రయివరు, కండక్టర్లకు; ఏంచేస్తాం?

వెంకటగిరివార్షికోత్సవం

వెంకటగిరి విశోదయ కళాశాలను ప్రభుత్వం స్వాధీనపర్చుకొని సంవత్సరందాటిన తరుణంలో విశోదయలు 26 తేది కళాశాల వార్షికోత్సవాన్ని వేడుకగా జరుపుకున్నారు అనాడే అధ్యాపకసంఘాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘాధ్యక్షుడుగా శ్రీ సి రామచంద్రరావు, ఉపాధ్యక్షుడుగా డా. సూర్యనారాయణరెడ్డి, కార్యదర్శిగా శ్రీ యం. దశరథరామయ్య, ఉపకార్యదర్శిగా శ్రీ పి. రవీంద్ర రెడ్డి, కోశాధికారిగా శ్రీ కె. వి. రమణ ఏకగ్రీవంగా ఎన్నిక కావడం, ఏండ్లతరబడి ముగ్యమైన ఐక్యత ఉపాధ్యాయులలో నెలకొనడం ముదావహం.

విడవలూరు వయోజనవిద్య

విడవలూరు అరుంధతిపేట, హరిజనవాడల్లో రెండు వయోజన విద్యాకేంద్రాలు 29 తేది ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎస్. రమేష్‌మూర్తి అధ్యక్షంలో ఎన్. ఎస్. ఎస్. స్కీము క్రింద ప్రారంభించారు. ఒక్కొక్క కేంద్రంలో 30 మంది వయోజన విద్యార్థులు నమోదైనారు. 20 మంది విద్యార్థులు ఈ రెండు కేంద్రాలు నడపడానికి వుత్సాహంతో వున్నారు ఫలితం చూసుకొని ఈ సంఖ్యను పదింటి వరకు పెంచే ఆలోచనున్నట్టు ప్రిన్సిపాల్ తెల్పుతున్నారు. విద్యార్థులను ఇట్లాంటి సేవాకార్యక్రమాల్లో నిమగ్నం చేయడం ఈనాటి పరిస్థితుల్లో చాలా అవసరం.

ఆత్మకూరు బస్టాండు

అన్ని సౌకర్యాలున్న యిప్పటి గ్రామ పంచాయితీ బస్టాండును వదలి ఆర్ టి సి వారు లక్ష్మణరావుపల్లెవద్ద డిపో న్న, బస్టాండును నిర్మించడానికి నిశ్చయించినారు. ఇది జనులకు అందుబాటులో లేదు. గ్రామానికి చివర ఎక్కడో మైలు దూరాన వుంది. రూపాయి పెడితేగాని రిక్షారాదు. దారిలో దొంగలబాధ; స్త్రీలు వొంటరిగా వెళ్ళే వీలుండదు. ప్రజల్లోతీ వ్రవ్యతిరేకత వుంది. గ్రామపంచాయితీవారు బస్టాండులో తమ బిల్డింగ్‌స్థలాన్ని ఆర్. టి. సి. వారికి ఇవ్వడానికి సుముఖంగా వున్నారు. ఆ స్థలం చాలకపోతే ఉత్తరదిశలోవున్న ఖాళీస్థలం సేకరించవచ్చు.

ప్రజల అసౌకర్యం గమనించి లక్ష్మణరావుపల్లెవద్ద నిర్మాణయత్నం విరమించుకోవాలని, రోడ్డు రవాణా సంస్థ కోరికపై గ్రామపంచాయితీ బస్టాండు, పాసింజరు షెడ్డు జిల్లాకలెక్టరు ఆమోదంతో స్వాధీనం చేయడానికి పంచాయతీవారు ఏకగ్రీవంగా తీర్మానించారు.

విచ్చలవిడి దొంగతనాలు!

పల్లెల్లో దొంగతనాలను గూర్చి వ్రాసి వ్రాసి మా చేతులు పడిపోవచ్చిందికానీ, పోలీసుకు మాత్రం దీమకుట్టినట్లయినా లేదేమో! స్థలం వుండి వ్రాయాలేకాని, పత్రిక ఆవార్తలతోనే నిండిపోయేట్టుంది.

బుచ్చిరెడ్డిపాళెంలో దొంగతనాలు మరీ విపరీతంగా ఉన్నాయి రాత్రిళ్లు కంటిమీద రెప్పవాల్చలేకున్నామని ఒక బుచ్చివాసి చెప్పాడు. 8తేదిఆత్మకూరి కృష్ణయ్య అనే టీచరు యింట్లో దొంగలుపడి 40 సవర్ల బంగారం, రు 1000 లు దోచుకొని పోయారు. ఇంట్లోవాళ్లందరు మిద్దెమీద నిద్రపోతున్నారట; క్రింద సుద్దంగా పని చేసుకొనిపోయారు.

7 తేది పెనుబల్లిలో ఒక రైతుయింట్లో దొంగలు జొరబడి, ఒకర్నికొట్టి బీరువా అమాంతం లేవనెత్తుకపోయారట. కాని అందులో కాగితాలుతప్ప కాసెప్పి లేదట!

9 తేది రాత్రి రేబాలలో 10 మంది గుంపుగా వచ్చి ఒక చిల్లరంగడి తాళాలు పగులగొడ్తుంటే ఇరుగుపొరుగువారు లేచారట. అంతటితోనే గలభాలిబుద్దిచెప్పారు.

అదేరాత్రి కె. సుందరరామరెడ్డి అనే రైతు యింట్లో పదిమంది దొంగలుపడి, కత్తులుచూపి బెదిరించి తాళాలు తీసుకొని, 10సవర్లబంగారునగలుదోచుకుపోయారు.

ఆత్మకూరుతాలూకా ... మెట్టలో 8తే ఒక రైతు పొలంలో దొంగలుపడి కరెంటు మోటారు పగులగొట్టి, అందులోని సామాను దొంగలించుకపోయారట. దాని విలువసుమారు 6వేలరూపాయలుంటుందట.

పేదలకు ఋణసహాయం

నెల్లూరు తాలూకా చింతోపు, పేడూరు గ్రామాల హరిజన గిరిజన వెనుకబడ్డ బలహీన వర్గాలవారికి స్వల్పవడ్డీ సదుపాయంతో 12 తేది సెంట్రల్‌బ్యాంకు ఆఫ్ ఇండియా డివిజనల్ మేనేజరు శ్రీఎన్ ఎస్. రఘునందనరావు ద్వారా భూమి మరామత్తులు, ఎడ్లు బండ్లు కొనుగోళ్ళ నిమిత్తం 81 మంది రైతులకు లక్షరూపాయలు పంచిపెట్టారు. నెల్లూరు బ్రా.చి మేనేజరు శ్రీరంగరాజన్, ఫీల్డు ఆఫీసరు శ్రీ సి ఎన్, మహేష్ గ్రామకరణం శ్రీ ప్రాత దశరథరామమూర్తి, శ్రీ తిక్కవరపు శివకోటారెడ్డి ఈ కార్యక్రమములో పాల్గొన్నారు. పందులు కోళ్లపెంపకం వగైరా వృత్తుల్లో ద్వారా బలహీనవర్గాలు బలపడేందుకు కావలసిన ఋణసహాయం కల్గించేందుకు తమ బ్యాంకు వెనుకాడదని శ్రీరఘునందనరావు రైతులకు హామీయిచ్చారు.

–మరికొన్ని 7వ పేజీ

కావలి

(6వ పేజీ తరువాయి)

పోనీ కమీషనరులయినా ఎప్పుడైనా వచ్చిత నికీపొరా అంటే అదీలేదు. మునిసిపల్ అధికారులు పన్నుల హెచ్చింపులో వసూళ్లలో చూపించే శ్రద్ధలో ఒక్కశాతమైనా ప్రజల ఆరోగ్యపరిరక్షణలో చూపకపోవడం దురదృష్టకరం.

కమీషనర్‌గారు ఇకనైనాశ్రద్ధవహించి, మార్కెటును కాస్త బాగుచేయాలని కోరుతున్నాము. మార్కెట్లో మిట్టపల్లాలు చదునుచేయించి, సిమెంటు వేయించాలి. శిథిలావస్థలోవున్న మంగాడొడ్డను పడగొట్టించి, సెప్టిక్ లావెట్రీలు కట్టించాలి; మురికినీటిని దాపునవున్న తటాల్లగుంటలోకి పారేట్టుచెయ్యాలి; పందుల పశువుల స్వైరవిహారాన్ని అరికట్టించాలి.

అసలు మునిసిపల్ మార్కెట్ను పాత బస్టాండుకు తరలిస్తే బాగుంటుందనిపిస్తుంది. అక్కడ కావల్సినంత స్థలం ఉంది; వృధాగా పడివుంది. కొట్లుకట్టించి కూరగాయ లంగళ్ళకు బాడుగకివ్వవచ్చు. బుట్టల్లో కూరగాయలు అమ్ముకునేవారికి కూడా ఒక కామన్ మార్కెట్ ఏర్పర్చవచ్చు. మునిసిపాలిటీకి ఆదాయమూ వస్తుంది; ఆ ప్రదేశమూ బాగుపడ్తుంది.

పైగా జనుగోళమ్మపేట, రామమూర్తినగర్, జనతాపేట, వెంగళరావునగర్ ప్రాంతాలవారికి ప్రస్తుతమున్న కూరగాయల మార్కెట్టు దాదాపు మైలుదూరంలో ఉండడంచేత అందుబాటు కావడంలేదు. కాబట్టి ఆప్రాంతాల్లోకూడా ఒకటిరెండు కొట్లుకట్టించి, కూరగాయల వ్యాపారులను ప్రోత్సహించడం అవసరం.

మునిసిపాలిటీ కాస్త శ్రద్ధతీసుకుంటే కూరగాయలమార్కెట్టు బాగుపడ్తుంది; మురికిగుంటల్లోని కూరగాయలుకొని తినాల్సిన దుస్థితి కావలీయులకు తప్పుతుంది.

ఇల్లు అమ్మబడును

గూడూరులోని రాజవీధి సెంటరులో వున్న వార్డు నెం. 13/91. మిద్దె ఇల్లు (ప్రస్తుతము 'డే అండ్ నైట్ స్టూడియో' యున్నది. శ్రీ వెంకటేశ్వర దేవాలయము ఎదురుగా) అమ్మబడును. వెంటనే సంప్రదించండి.

వివరములకు :
సి. హెచ్. రామారావు,
టీచరు
వాకాడు (P. O.)
గూడూరుతాలూకా– నెల్లూరుజిల్లా.

IN THE COURT OF THE DISTRICT MUNSIFF GOOTY

O. S. No. 80/74/ E P. 406/77

Talari Hajee Peerasaheb —Plaintiff

Yekkaloor Mohammed-Sherief Saheb —Defendent

పై నెంబరువాది ప్రతివాదిపైన అమ్మకము డిక్రీ వుంది. సదరు డిక్రీ అమలు జరిపి, ప్రతివాది ఇంటి వేలమునకుతెచ్చి వుంటాయున్నారు. సదరువేలం 20-12-78 తేది పగలు 11 గంటలు మొదలు 5 గంటలవరకు జరుగును. సవాలుదార్లువచ్చి యాలం పాడవచ్చును.

షెడ్యూలు-

Ananthapur District, Gunthacal Sub Registration District Thimmanacherla village Porters line, Gunthakal Municipality ward No. 2. Door No. 198 Asst. 993 New wrad 3 Door No. 198 Asst. 1348, House Boundaries; East: Sayeed Sahed house West: Sayeed Saheb & others houses, North and South: Road. Measuring East to West: 8 Yards 7.315 Meters North to South 20 Yards 18.258 Meters with door ways North and South.

—బి. రామసుబ్బారావు వాది అడ్వకేటు.

రేపల్లె డి. ము. కోర్టులో

O. S. 281/73. E. P. 266/77.

శ్రీ దుర్గా మల్లేశ్వర ఎస్. బి. రాజవోలు –డిక్రీహోల్డరు

Represented by its Executive Officer

బుర్రి వెంకటేశ్వరరావు –జె డి లు.

డిక్రీహోల్డరు తరఫు దాఖలు చేసిన షెడ్యూలు. గుంటూరు డి. చెరుకుపల్లి సబ్ డివిజలా రాజవోలుగ్రామంలోని జె.డి. ఆర్. తాలూకు యాజిత్రి ఖాళీక్రింద దాఖలు కాబడి, వేలంకావలసిన స్థిరాస్తి వివరం–

1. డి. నెం. 174/11 రు. యం. 0-56 సెంట్లు మధ్య యం. 0-12 సెంట్లకు హద్దులు:

(తూ) బుర్రి వెంకటేశ్వరరావు భూమి (ద) బొన్నాడుల వెంకట్రావు వగైరా, (ప) నూరగాని కృష్ణమూర్తి భూమి. (ఉ) గుంటల దారిమ. యీమధ్య 0-12 సెంట్లు మాగాణి భూమి.

డిక్రీహోల్డరు క్రయం రు 350 లు.
అమీనా క్రయం రు. 1500 లు

2, డి నెం 174/12 – యం 0.61 టు పూ మాగాణి.

డిక్రీహోల్డరు క్రయం రు 1500/-
అమీనా క్రయం రు 4500/-

పై రెండు అంశములు 0–73 టు మాగాణి–ఇ. సి. చాలలా అన్యాక్రాంత ములు యే మి స్సి లే వు జె డి. ఆర్. కు సంపూర్ణ హక్కుభుక్తములు గలవు. వేలం ... వేలం వాయిదా 22–1–79.

... డిక్రీ అడ్వకేటు.

మేము-వీరు (శివపేజీకొరవ)

ఇంగ్లీషు వ్యాసాన్ని ప్రచురించాను. ఇప్పు డదే వ్యాసం తెలుగు తర్జుమా చదివిన తర్వాత నా ఎగ్జిబిషన్ ప్రయాసలో పలచబడింది. జమీన్‌రైతు వ్యాఖ్యాత ఆ నా సేకరణం ప్రదర్శన బాగున్నదంటూనే సేకరణ ప్రక్షన వారి వ్యాఖ్యానమున్నా తెర్తే నేమిగా నీ-ఆ సేకరణనుండే యీ వ్యాసాముచారం కె. వి. రమణా రెడ్డి సంక్షిప్తీకరణ రూపంలో ప్రకటితం కావ టం ప్రత్యేకించి నా ఆనందకారణం.

నెల్లూరుజిల్లాలోని పూర్వపేర్ల శాలాతి అతిమరూపాలు, వాటితో పెనవేసుకొన్న నెల్లూరు ప్రాచీన చరిత్ర వగైరాలు కొన్ని ఆవ్యాసంలో వర్ణనమయ్యాయి. నెల్లూరుకు కొంరిరాజు ముఖ్తినారు, ముందరావ్రాం ఉనుతే, బర్మాలోని తైలంగులకూ తెలుగు వారికి సంబంధమున్నదనే మల్లంపల్లివారి వూహాపోహలు చూస్తుంటే, సందర్భం వచ్చిందిగాబట్టి వొకమాట. ప్రాచీనతెలుగు కన్నడ అక్షరాలను బర్మీస్ అక్షరాలతో పరిపోలుస్తూ "on the ancient Telugu or Cannadi alphabet comparee with that of the Burmeese language" అనే పేర వొలుగు పేజీల్లో సి. పి. బ్రౌన్ వ్రాసిపెట్టి పోయిన వొక వ్యాసంలో కొత్త విలువలు గోచరిస్తున్నాయి. భావిపరిశోధకులకు అనక్తికరంగా వుంటుందని జమీన్‌రైతు పాఠకులముందుంచుతున్నాను.

తిరుపతి —బంగోరె

రైలు చెక్క పరిశోధన

సర్వేపల్లిగాల్వ, ఉదయగిరి వగైరా చారిత్రకాంశాలనుగూర్చి 'మాటకచేరి' కారుచుపేసింది, 'పాటిరక్ష ప్రసంగ'మని; కావలిలో జరిగిన నె.జి. చరిత్ర సదస్సులో కాముచేసిన ప్రసంగంలో కొన్ని 'బూతే శర' సంగతులున్నాయని, తాను 'నిజమైన చరిత్ర' అసలైనచరిత్ర అందజేస్తున్నానని బం.గో.రె. ఇకాయింపదలచాడు (నవం బరు 19 మేము-వీరు శీర్షిక). సర్వేపల్లి కాల్వ, నెల్లూరు ఆనకట్ట, స్టోన్‌హౌస్‌పేట కోనేరు వగైరాలనుగూర్చి అంతకుముందు వారం 'మేము-వీరు'లో వ్రాసిందానికంటే ఈయన అదనంగా చెప్పిందేమీలేదు.

ఇక బంగోరెగారి కావలిసదస్సు ప్రసంగం- దాన్నిగూర్చి ఆ రైలో ఆవగింజలో అరోవంతైనా చెప్పలేదు. ఆసదస్సులో బంగోరెను మాట్లాడమన్నది నె.జి. ఆరు సర చరిత్ర ఆధారాలనుగూర్చి. ఆసదస్సు అధ్యక్షుడు ప్రొఫెసర్ ఆర్.సుబ్రహ్మణ్యం గారు అందరికిచ్చినట్లే 15 నిమిషాలవ్యవధి యిచ్చి మాట్లాడమంటే, తన ప్రతిభకది చాలదని, మధ్యాహ్నం మాట్లాడతానని, సభా మర్యాద నతిక్రమించాడు మధ్యాహ్నం ఏ గొప్పవిశేషాలు చెప్పబోతాడోననుకున్నాం.

మధ్యాహ్నం సదస్సుకు ఎస్. ఎస్. కృష్ణమూర్తి అధ్యక్షుడు; ఆయన నోరు తెరవలేదు. 1½ గంటసేపు మాట్లాడాడు బంగోరె. అందులో జిల్లా చరిత్ర ఆధా రాలనుగూర్చి ఒక్కముక్కయినా చెప్ప లేదు. బంగోరె రాకముందు యూనివర్సి టీలు, బంగోరె వచ్చిన తర్వాత యూనివ ర్సిటీ ఆచార్యులలో వచ్చిన మార్పులంటూ తన ప్రసంగం ప్రారంభించాడు. యూని వర్సిటీ ఆచార్యులంతా 'గాడిదకొడుకు' లన్నాడు. ఎదురుగా కూర్చుని వున్న ఆర్. సుబ్రహ్మణ్యం, ఓరుగంటి రామ చంద్రయ్యగారలు మున్నెయ్యేళ్లనుండిరాత్ర రప్పలనడం తప్ప నిజమైన చరిత్రవారికి తెలియదన్నాడు. అక్కడ చేరినవాళ్ల సందర్భానికి ఒకటికి వాలుగుసార్లు వెధవలు, వెధవాయలు అన్నాడు. తిగవల్లి శివరావు "ఒరే బంగోరె! నా తర్వాత చరిత్రకు నీవే గతిరా" అని యెద్దాడన్ని, తానా ఆముఖమే పెట్టాడు. అక్కడ చేరిన 'వెధవాయ'లనంతా, పది నిమిషాలు టైమిస్తాను, కావలి స్టేషన్ ఎప్పుడు కట్టారో చెప్పమన్నాడు. చెప్పలేని మీరేమి చరిత్రకారులన్నాడు. సందర్భం లేక పోయినా జి. రై. ఉగాదిసంచికలో 'గోపి' రాసిన వ్యాసాన్ని ప్రస్తావించి, నిందిం చాడు. ఈ ధోరణిలో ఒకటిన్నరగంట ప్రసంగించాడు. ఇది నెల్లూరుజిల్లా చారిత్ర కాధారాలను గూర్చిన ప్రసంగమా? బండబూతుల ప్రసంగం కాదా? బంగోరె సదస్సును భ్రష్టు పట్టించాడు. తనకు అధికారం లేకపోయినా కనకపు సింహాసనంమీద కూర్చోబెట్టిన మిత్రులను భ్రష్టు పట్టించాడు.

ఒక్క గోపీగారే ఆ సదస్సులో ఇక నీ ధైర్యంగా జవాబు చెప్పారు. ఆయ నిచ్చిన ధైర్యంతో, మదరాసు సుదర్శనం గారు, ఒక విద్యార్థి బంగోరెను మొదట సభ్యతా సంస్కారాలు అలవరచుకోమని మందలించారు.

మర్నాడు బంగోరె అధిక ప్రసంగానికి ముగింపు సభలో ఓరుగంటి రామ చంద్రయ్యగారు చక్కని జవాబిచ్చారు. వారు చెప్పదలచుకొన్న చరిత్రాంశాలన్నీ వదిలిపెట్టి బంగోరెకు బుద్ధిచెప్పారు. ఆ పన్యాసం విన్న తర్వాత బంగోరైతే వల్లెగా వేదికమీద క్షమాపణ చెప్పుకుని వుండేవారు. కాని కె వి. రమణారెడ్డిగారు, రామచంద్రయ్యగారు అన్నట్లు "తెలివి యొంత లేదయా" అనే పద్యం బంగోరెకు అర్థమయ్యేదిగాదు. దొడ్ల రామ చంద్రారెడ్డిగారన్నారు, రామచంద్రయ్య గారి ఉపన్యాసానికి అందరూ కృతజ్ఞత తెల్పుకోవాలని. ఈ సాహిత్య చరిత్రసంద ర్భంలో ప్రవేశించిన బంగోరె దిక్కుమాలిన మస్తకాలను రామచంద్రుడు ఒక్కొక్కదాన్ని తనదైనశైలిలో శరవాలతో ఖండిస్తూవుంటే సభలో పదేపదే కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి.

బంగోరె పరిశోధనాస్వరూపాన్ని, విలువను 'రైలుచెక్కల' పరిశోధన అని చక్కగా అన్నారు రామచంద్రయ్యగారు. ఇదీ అవసరమే; కాని ఇదే పరిశోధన, అసలైన, నిజమైన చరిత్ర అనుకోవడం మూర్ఖలక్షణం అన్నారు. వారిచ్చిన ఉదా హరణ ఇది – వెనుకటిరోజుల్లో 'రైలు చెక్కలు (సిగ్నల్స్)వంగితే రైళ్ళుపోయేవి, లేస్తే ఆగిపోయేవి. ఈమధ్య దాన్ని మార్చారు. ఇప్పుడు రైలుచెక్కలు లేస్తే రైళ్ళు పోతాయి; లేకపోతే పోవు. ఈ మార్పు రైల్వేవారు ఎప్పటినుంచి ప్రవేశ పెట్టారో, ఆ తేది చరిత్రకు చాలాముఖ్యం. కొన్నాటికి ముఖ్యం. ఒక కవో, నాటక కర్తో తన కథలోనో, నాటకంలోనో ఈ రైలు చెక్కలు వంగడం, లేవడం తెల్పిన విధానాన్నిబట్టి ఆ కవి, నాటక కర్తల కాల నిర్ణయం చేయవచ్చు. బంగోరె ముందు రోజు వేసిన పిచ్చిప్రశ్నలకు సవాలుగా అరగంట టైమిస్తాను; ఈ మార్పు ఎప్పుడు వచ్చిందో చెప్పమన్నాడాయన.

బంగోరె పరిశోధన అసలైన, నిజమైన చరిత్ర పరిధి ఇంతమాత్రమేనని తెలియ జెప్పారు. కాని బంగోరె విషయంలో పెద్దల మాటలంతా "ఎనుబోతుమీద వానగురిసి నట్లే". ఇకనైనా ఆయన తన ధోరణి మార్చుకోవడం మంచిది. "జ్ఞానలవ దుర్విదగ్ధం బ్రహ్మాపి నరం నరంజయతి" "నతు ప్రతినివిష్ట మూర్ఖ జనచిత్త మారాధయేత్."

కావలి —నేరెళ్ళ లక్ష్మీనారాయణ

★

జనవాణి

(3వ పేజీ కొరవ)

ఏర్పరిస్తే ఆత్మకూరు, కావలి, కనిగిరి, కందుకూరు తాలూకాలవారికి సౌలభ్యం.

తి. వ. వారు, రోడ్లు భవనాల శాఖ వారు శ్రద్ధవహిస్తే ఈ కొత్తమార్గాలు వేలాది ప్రజలకు సౌకర్యవంతంగా వుంటాయి.

బోగోలు —దేవరాలదత్తయ్య

నరసింహులకొండ- బస్సు సౌకర్యం

వేదగిరి నరసింహస్వామివారి కోటి పూజల సందర్భంగా వస్తున్న అసంఖ్యాక భక్తులకు సరైన బస్సువసతి లేకపోవడం చాలా ఇబ్బంది కల్గిస్తూంది. అందువల్ల విప రీతమైన రద్దీఏర్పడి, ప్రజలు నానాయాత నలకు గురవుతున్నారు. సరైన టైమ్ వ్యవహారం, సక్రమంగా బస్సులు నడిపిస్తే అరద్దీ వుండదు, యాతనా ఉండదు.

పైగా ఈ బస్సులు ఎక్కడో దిక్కు మాలిన ముఠుమూడి బస్టాండునుంచే బయలుదేరుతాయి. అట్లా కాకుండా ఆత్మకూరు బస్టాండు, ట్రంకురోడ్డు దారిగాను, మూలాపేట సంటి ముఖ్య ప్రాంతాలద్వారా బస్సులు నడపాలి. ఆర్.టి.సి. బస్సులనుకూడా వెయ్యాలి.

కొండమీదికివచ్చే యాత్రికులు గమ నించాల్సిన విషయం మరొకటుంది. కోటి పూజల సందర్భాలలో కూడ మామూలు రోజుల్లోమాదిరే ఎక్కడో టెంకాయకొని, ఏ హారతి టిక్కెట్టో తీసుకొని, హారతి పళ్లెంలో ఏ పదిపైసలో వేసి చేతులుదులుపు కోవడం మంచిదికాదు. టిక్కెట్టుతోపాటు టెంకాయకూడా దేవస్థానంవారి వద్దనే కొని, చెల్లించవలసిన పావలానో అర్థ రూపాయో స్వామివారి హుండీల్లోనివేసి, మ్రొక్కుచెల్లిస్తే కోటిపూజల్లో పాలుపంచు కొన్నట్లూ వుంటుంది, కార్యక్రమ నిర్వ హణకు తోడ్పడినట్లూ వుంటుంది.

—ఒక భక్తుడు.

★

ఒంగోలు

(శివపేజీకొరవ)

సమస్యల పరిష్కారంకోసం పోరాడగల రని అన్నారు.

ప్రకాశం జిల్లాలో పోస్టుగ్రాడ్యుయేట్ సెంటరు, లాకాలేజి, పాలిటెక్నిక్ స్థాపిం చాలని; సాంఘిక సంక్షేమ హాస్టళ్ళలో వసతులు పెంచాలని కోరారు.

కన్వీనర్ శ్రీ జె. కిశోర్‌బాబు స్వాగ తించారు; విద్యార్థుల సమస్యలనుగూర్చి శ్రీ సి వి. సుధ, శ్రీ రవీంద్ర, శ్రీ యం. వి. కృష్ణయ్య తదితరులు ప్రసంగించారు. ఈ మహాసభలకు కనిగిరి, పొదిలి, కొత్పూరు, అద్దంకి, చీరాల ప్రాంతాలనుంచి దాదాపు 300 మంది విద్యార్థులు హాజ రయ్యారు.

రాజకీయాలకు అతీతమైన, రాజకీయ వాదులకు దూరంగా వుండగలిగిన విద్యా ర్థుల సంస్థలు దాదాపు పాతికేళ్ల క్రితం వుండేవి. డెమొక్రటిక్ స్టూడెంట్సు యూని యన్ అన్నేటిక విద్యార్థుల సంస్థ- రాష్ట్ర వ్యాప్తంగావుండేది. రాజకీయవాదులతోకానీ, పార్టీలతో గానీ ఎటువంటి సంబంధమూ వుంచేవికాదు దానికి. బహుశా అందువల్లనే అది ఎక్కువకాలం నిలవలేకపోయిందేమో!

ఏమైనా అటువంటి స్వతంత్రమైన విద్యా ర్థుల సంస్థ ఏర్పడాల్సిన అవసరం ఇప్పుడు చాలావుంది

పోలీసు డివిజను మార్పు

చీరాలలో దొంగతనాలు, గలాటాలు ఎక్కువగా జరుగుతున్నందువల్ల, చీరాల, అద్దంకి తాలూకాలను ప్రత్యేకంగా ఒక పోలీసు డివిజనుచేసి, డి ఎస్. పి. ని నియమించాలన్న ప్రతిపాదనలను ప్రభు త్వానికి పంపారట. ఇప్పుడు చీరాల, అద్దంకి ఒంగోలు కలిసి ఒంగోలు డివి జనులో వున్నాయి. ఈ మార్పు జరిగితే ఒంగోలు, చీరాల వేర్వేరు డివిజన్లవుతాయి. ఒంగోలు డివిజనుకు పొదిలి, దర్శి తాలూ కాలు చేరుస్తారట.

ఈ మార్పువల్ల జిల్లాలో మరొక డి. ఎస్. పి. పోస్టు వస్తుంది. అంతేనా? అంతకన్నా మేలేమైనా జరుగుతుందా?

రైతు మహాసభలు

15, 16 తేదుల్లో ఒంగోలులో రైతు మహాసభలు జరగుతాయట. కేంద్ర మంత్రి శ్రీ భానుప్రకాష్‌సింగ్, ఆచార్య రంగా, స్పీకరు శ్రీ దివి కొండయ్యచౌదరి, మంత్రులు శ్రీ కందుల ఓబులరెడ్డి, శ్రీ ఎద్లపాటి వెంకటరావు, మాజీ కేంద్రమంత్రి శ్రీ కొత్తరఘురామయ్య తదితరులు పాల్గొంటారట.

★

●●● ఉత్తరక్రియలు ●●●

పూజ్యులైన మా తల్లి

సుబ్బమ్మగారు

9-12-78 తేది శనివారం స్వర్గస్థులైరి.

వారి పెద్దకర్మ 21-12-78 తేది గురువారం

మా స్వగృహమున జరుగును. కావున తెలుపడమైనది.

ఫోన్: 466

మద్రాస్‌బస్టాండుదగ్గర,

23/446, ఆచారివీధి, నెల్లూరు-3.

సుంకర మస్తాన్ రెడ్డి.

M. A., B. L.

భాగ్యనిధి

సేవింగ్ సిండికేటు

మాచర్ల

వారి ప్రథమ సాధారణ డ్రా

25-12-78 తేదిన

మాచర్లలో జరుగును. త్వరపడి సభ్యులుగా

చేరి పుచితకానుకలు, బహుమతులు

పొందండి

బ్రాంచి ఆఫీసులకు, ఏజెంట్లకు గమనిక:

మీరు చేర్పించిన సభ్యుల తాలూకు దరఖాస్తులు

22-12-78 తేదికి హెడ్ ఆఫీసుకు పంపవలెను.

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A. P.)